# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 119 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, గురువారం - 08 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## నీటిపారుదల రంగంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు



కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరులు, నది అభివృద్ధిగంగా పునరుజ్జీవన శాఖ, జాతీయ ఫ్రేమ్‌వర్క్‌ను స్వీకరించడం, నీటిపారుదల రంగా అభివృద్దే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కేబినెట్ సబ్ కమిటీలో..

2

## చేనేత దినోత్సవం.. ప్రధానికి టీడీపీ ఎంపీ అపురూప కానుక



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి టీడీపీ ఎంపీ అప్పల నాయుడు ఓ అపురూప కానుకను అందజేశారు. ప్రధానిగా హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా చేనేత వస్త్రంపై ఒక చేనేత కుటుంబంలోని దంపతులతో మోడీ

2

## సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభించనున్నట్టు తాజాగా రాష్ట్ర నీటి పారుదల, అనంతరం వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొంటారు. ఉమ్మడి ఖమ్మం రైతులకు గుడ్ న్యూస్ అనే చెప్పాలి.



2

# తెలంగాణాలో కొత్తగా ఇంజెక్టబుల్స్ తయారీ యూనిట్..



2లో

- రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఈ కంపెనీ ముందుకు వచ్చింది.
- దాదాపు 1000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.
- లైఫ్ సైన్సెస్ కు గ్లోబల్ హబ్ గా ఎదుగుతున్న తెలంగాణలో ఈ కంపెనీ పెట్టుబడులకు సిద్ధపడటం అందరినీ ఆకర్షిస్తోంది.
- లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని..

తెలంగాణలో పెట్టుబడులకు పేరొందిన కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రపంచంలో పేరొందిన పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. ప్రపంచంలో పేరొందిన వివింట్ ఫార్మా కంపెనీ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఈ కంపెనీ ముందుకు వచ్చింది. దీంతో దాదాపు 1000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే లైఫ్ సైన్సెస్ కు గ్లోబల్ హబ్ గా ఎదుగుతున్న తెలంగాణలో ఈ కంపెనీ పెట్టుబడులకు సిద్ధపడటం అందరినీ ఆకర్షిస్తోంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు ఈ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు.

స్పిన్ దెబ్బకు చేతులెత్తిసిన టీమిండియా..

# చేనేత వస్త్రాలపై జీఎస్టీ తొలగించేందుకు చర్యలు..

## లేకపోతే రియింబర్స్‌మెంట్ ఇస్తా : చంద్రబాబు

- చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేవరకు అండగా ఉంటామని సీఎం చంద్రబాబు
- చేనేతలకు గతంలో ఇచ్చిన పథకాలన్నింటినీ వైఎస్ జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు.
- టీడీపీ బడుగు, బలహీనవర్గాల పార్టీ అని వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తామని ప్రకటించారు.
- ఈనెల 15న 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు.

వివరాలు 2లో..







అమరావతి : ఏపీలో చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేవరకు అండగా ఉంటామని సీఎం చంద్రబాబు అన్నారు. చేనేత వస్త్రాల పై జీఎస్టీ తొలగించేందుకు కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటానని, లేకపోతే రియింబర్స్‌మెంట్ ఇస్తామని ప్రకటించారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కళాశాలలో బుధవారం జరిగిన జాతీయ చేనేత దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చేనేతలకు గతంలో ఇచ్చిన పథకాలన్నింటినీ వైఎస్ జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. చేనేత శాఖల్లో సంస్కరణలు తీసుకొచ్చి ఆదుకుంటామని పేర్కొన్నారు. టీడీపీ బడుగు, బలహీనవర్గాల పార్టీ అని వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తామని ప్రకటించారు. బడ్జెట్‌లో బీసీ సబ్‌ప్లాన్ కు రూ. లక్షా 50వేల కోట్లు పెట్టామని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తామని చెప్పారు. అట్టడుగు వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా , సామాజికంగా అభివృద్ధి చేస్తామని

## వినేశ్ ఫొగాట్ అనర్హత వేటుపై భారత్ అప్పీల్!



2

100 గ్రాములు అధిక బరువు ఉండటంతో అనర్హత వేటు

ప్రొటోకాల్ ప్రకారం భారత్ అప్పీల్!

తదుపరి ఒలింపిక్స్ కోసం సిద్ధం చేస్తా

వినేశ్ ఫొగాట్ అనర్హత వేటుపై భారత్ అప్పీల్‌కు వెళ్లింది. అమెపై అనర్హత వేటు పడటంతో ప్రొటోకాల్ ప్రకారం భారత్ అప్పీల్ చేసినట్లుగా తెలుస్తోంది. 50 కిలోల విభాగంలో ఈరోజు రాత్రికి ఆమె ఫైనల్‌లో తలపడాల్సి ఉంది. కానీ ఈరోజు ఉదయం ఆమె 50 కిలోల కంటే 100 గ్రాములు అధికంగా ఉంది. దీంతో ఒలింపిక్స్ అసోసియేషన్

# టీడీపీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు..

టీ డీ వీ అధినేత నారా చంద్రబాబు నాయుడు (గురువారం) పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. తెలంగాణా టీడీపీ అధ్యక్షుడి ఎంపికపై కూడా పొలిట్ బ్యూరోలో నేతలతో పార్టీ అధినేత చర్చించనున్నట్టు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే తొలి పొలిట్ బ్యూరో సమావేశం. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేయనున్నారు.



2లో

అమరావతి: ఏపీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రేపు (గురువారం) పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. ఉదయం 11 గంటలకు జరగనున్న టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. కాగా సమావేశంలో ఆరు అంశాలు అజెండాగా ఉన్నాయి. నామినేట్ పదవులు, శ్వేత పత్రాలు, సంస్థాగత వ్యవహారాలపై చర్చించనున్నారు. తెలంగాణా టీడీపీ అధ్యక్షుడి ఎంపికపై కూడా పొలిట్ బ్యూరోలో నేతలతో పార్టీ అధినేత చర్చించనున్నట్టు తెలుస్తోంది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేయనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే తొలి పొలిట్ బ్యూరో సమావేశం.

చేనేత రంగంపై ఎమ్మెల్యే రామ్మోహన్ స్పందన..

కాగా మరో ప్రత్యేక కార్యక్రమంలో విజయవాడ

# తెలంగాణలో నేడు, భారీ వర్షాలు..

బుధవారం నుంచి గురువారం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

రెండురోజులు ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 నుంచి కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.

2లో



తెలంగాణలో రాగల రెండురోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం నుంచి గురువారం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రెండురోజులు ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 నుంచి కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.

# చేనేత వస్త్రాలతోనే మానవాళికి నాగరికత :



ఆమనగల్లు: చేనేత వస్త్రాలతోనే మానవాళికి నాగరికత వచ్చిందని, ఆ రంగానికి పూర్వ వైభవం తీసుకువచ్చి కార్మికులను ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చెప్పారు. బుధవారం ఆమనగల్లు చేనేత సహకార సంఘం లో జాతీయ చేనేత దినోత్సవంను నిర్వహించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్లోకి ఫ్యాషన్ డిజైన్లతో దుస్తులు వచ్చి చేనేత దుస్తుల రంగులు మారిన కార్మికుల జీవితాలు మారలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారిని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు చేనేతతో ముడిపడి ఉన్నాయని, మనిషి జీవనశైలిలో వచ్చిన మార్పుతో చేనేతకు ఆదరణ కరువైందని చెప్పారు. చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, అర్హులైన కార్మికులకు రావాల్సిన రుణాలు, పింఛన్లు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అంతకుముందు కలెక్టర్ కోనాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, పాఠశాలను ఆకస్మికంగా తనఖీ చేసి ఆకుతోటపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు, సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కూటమి సభ్యులు గెలుపొందారు.



2

- జీవీఎంసీ స్టాండింగ్ ఎన్నికలకు ముందే వైసీపీకి చెందిన 12 మంది టీడీపీ, జనసేన వైపు వెళ్లారు.
- ఐదుగురు వైసీపీ కార్పొరేటర్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు.

అమరావతి : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో

# జగన్ అక్రమాస్తుల కేసు విచారణ

- వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.
- ఇన్ని కేసులు ఎలా ఫైల్ చేశారని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు.
- సీబీఐకి కోర్టుకు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ
- తదుపరి విచారణను నవంబర్ నెలకు సుప్రీంకోర్ట్ వాయిదా వేసింది.



ఢిల్లీ: ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ప్రారంభించాలని సీబీఐకి కోర్టుకు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. వీలైనంత త్వరగా విచారణ పూర్తి కావాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఇప్పటికే తగిన ఆదేశాలు ఇచ్చామని జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం గుర్తుచేసింది. ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎంపీ రఘురామకృష్ణ రాజు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. తదుపరి విచారణను నవంబర్ నెలకు సుప్రీంకోర్ట్ వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై రెండుసార్లు ధర్మాసనం విచారణ జరిపింది. ఉదయం, మధ్యాహ్నం భోజనం విరామ అనంతరం విచారణ జరిపింది. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లోని అంశాలు షాకింగ్‌గా అనిపిస్తున్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు.

## చేనేత వస్త్రాలపై జీఎస్టీ తొలగించేందుకు చర్యలు..

(మొదటి పేజి తరువాయి..)

ప్రకటించారు. చట్టసభల్లో వెనుకబడిన తరగతుల వారికి 33శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో చట్టం కోసం ప్రయత్నిస్తామని అన్నారు. రాబోయే నామినేటెడ్ పోస్టుల్లోనూ బీసీలకు న్యాయం చేస్తామన్నారు. తమ ప్రభుత్వం స్పీకర్‌గా బీసీకే ఇచ్చామని, మంత్రివర్గంలో బీసీలకే ప్రాధాన్యం కల్పించామని తెలిపారు. మెగా డీఎస్సీ లో 16347 ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని తెలిపారు. ల్యాండ్ అండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామని తెలిపారు. ఈనెల 15న 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అన్నదానం చేసే దాతలు అన్న క్యాంటీన్లు ఉపయోగించుకోవాలని సూచించారు. యువత నైపుణ్యం పెంచడానికి స్కిల్ సెంటర్లు ప్రారంభిస్తామని అన్నారు. ప్రయత్నాలతో ఆర్థిక అసమానతలు తొలగించడం సాధ్యమేనని అన్నారు. చేనేత కార్మికుల ఆరోగ్య బీమా కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తానని అన్నారు.

## నీటిపారుదల రంగంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

(మొదటి పేజి తరువాయి..)

హైదరాబాద్, : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నీటి పారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి చైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరులు, నది అభివృద్ధిగంగా పునరుజ్జీవన శాఖ, జాతీయ ఫ్రేమ్‌వర్క్‌ను స్వీకరించడం, మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహణ కోసం జాతీయ ఫ్రేమ్ వర్క్‌పై పద్ధతులు, మార్గదర్శకాలను అధ్యయనం చేయడానికి, సిఫారసు చేయడానికి ఈ కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంతేకాదు.. తెలంగాణలోని రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పునరుద్ధరణ కోసం మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశారు.

కమిటీలో సభ్యులు వీరే..

తెలంగాణ నీటిపారుదల రంగా అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కేబినెట్ సబ్ కమిటీలో.. మంత్రులు సహా అధికారులు సభ్యులుగా ఉన్నారు. పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఐ అండ్ సీఏడీ శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. నీటిపారుల రంగంపై ఈ కేబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేసి సిఫారసు చేయనుంది.

ఆగష్టు 9న తొలి భేటీ..

ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటిపారుదల శాఖ మంత్రివర్గ ఉప సంఘం ఆగష్టు 9వ తేదీన సమావేశం కానుంది. రాష్ట్రంలోని జలాశయాలు.. వాటి పరిస్థితి, పునరుద్ధరణ అంశాలపై పరిశీలన చేసి సిఫారసులు చేయనుంది. కేంద్ర జల వనరుల శాఖ సూచన మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు తొలి సమావేశం నిర్వహించనున్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి ముహుర్తం ఖరారు

(మొదటి పేజి తరువాయి..)

ఉమ్మడి ఖమ్మం రైతులకు గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ముఖ్యంగా ఖమ్మం జిల్లా రైతులు ఎన్నో ఏళ్ల నుంచి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి ముహుర్తం ఖరారు అయింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభించనున్నట్టు తాజాగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. నీటి పారుదల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ ను ఆగష్టు 15న ప్రారంభించనున్నట్టు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు సీఎం రేవంత్ రెడ్డి గోల్కొండ కోటలో జెండా ఎగురవేసిన తరువాత హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లాకు చేరుకుంటారు. తెారామ ప్రాజెక్ట్ పంపు హౌస్ లను ప్రారంభిస్తారు. అనంతరం వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొంటారు. ఉమ్మడి ఖమ్మం రైతుల కల త్వరలోనే నెరవేరబోతుందని స్పష్టం చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

## చేనేత దినోత్సవం.. ప్రధానికి టీడీపీ ఎంపీ అపురూప కానుక

(మొదటి పేజి తరువాయి..)

చిత్రాన్ని నేయించారు. చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీ స్వయంగా ప్రధానికి బహుకరించారు. ఎంపీ సూచనల మేరకు విజయనగరం పార్లమెంట్ పరిధిలోని లావేరు మండలంలో గల చేనేత కుటుంబమైన బాసిన నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులు ఈ ఏడాది జూన్ నెల మొదటి వారంలో ప్రారంభించి.. మూడు అడుగుల వెడల్పు, ఆరడుగుల పొడవు గల చేనేత వస్త్రంపై మోదీ లఘు చిత్రాన్ని నేశారు. 40 రోజుల పాటు శ్రమించి ఈ పనిని పూర్తి చేశారు. ఆ వస్త్రాన్ని చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధానిని కలిసి ఎంపీ అందజేయగా.. మోదీ చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఆ వస్త్రంపై తన రూపాన్ని చూసి 'చాలా ధన్యవాదాలు' అని ఆయన వ్యాఖ్యానించారు.

జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి హవా

జాతీయ చేనేత దినోత్సవం నాడు లఘు చిత్రాన్ని అందుకోవడం స్వీట్ మెమరీగా భావిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. 40 రోజులపాటు ఎంతో కష్టపడి తన లఘు చిత్రాన్ని చేనేత వస్త్రంపై నేచిన శ్రీ బాసిన నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులకు అభినందనలు తెలపాలని ఎంపీ అప్పలనాయుడికి ప్రధాని మోదీ సూచించారు. అంతే కాకుండా పీవీజీ రాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని కూడా అప్పలనాయుడు ప్రధానికి అందజేశారు. ఈ సందర్భంలో 'అశోక్ గజపతి రాజు ఎలా ఉన్నారు? ఆయన హెల్త్ ఓకేనా?' అని కుశల ప్రశ్నలను మోదీ అడిగారు. పీవీజీ రాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని అందజేయగానే.. ఆ పుస్తకాన్ని పట్టుకొని నాలుగైదు పేజీలు తిరగేసి పీవీజీ ఫోటోలను మోదీ పరిశీలనగా చూశారు. గుడ్.. గుడ్.. అని ప్రశంసించారు. పీవీజీ రాజు ఒక సామాజిక చైతన్య వేత్త అని మోదీ వ్యాఖ్యానించారు. అశోక్ గజపతి రాజుని అడిగానని చెప్పాలని.. ఆయనను ఒకసారి రావాలని కూడా చెప్పమని ప్రధాని ఎంపీ అప్పలనాయుడుకు సూచించారు. అలాగే ప్రధానికి చేనేత వస్త్రాలను కూడా అందజేశారు.

## ఎన్నికల్లో కూటమి సభ్యులు గెలుపొందారు.

(మొదటి పేజి తరువాయి..)

కూటమి అభ్యర్థులు మరో విజయం సాధించారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి సభ్యులు గెలుపొందారు. విశాఖలో భారీ మెజారిటీ ఉన్నప్పటికీ వైసీపీ విజయం సాధించలేకపోయింది. 97 మంది కార్పొరేటర్లు ఉన్న జీవీఎంసీలో 10 వార్డులకు ఒకరు చొప్పున మొత్తం 10 మందిని స్టాండింగ్ కమిటీగా ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా 10 స్థానాలను కూటమి కైవసం చేసుకోవడం వైసీపీకి తీరని షాక్ తగిలింది. జీవీఎంసీ స్టాండింగ్ ఎన్నికలకు ముందే వైసీపీకి చెందిన 12 మంది టీడీపీ, జనసేన వైపు వెళ్లారు. తాజాగా విశాఖకు చెందిన ఐదుగురు వైసీపీ కార్పొరేటర్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. ఆగష్టు 30న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు ఇక్కడ జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులే సుమారు 600 మంది వరకు ఉన్నారు. వీరి ఓటుతో సులభంగా ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుచుకుంటామని వైసీపీ నాయకులు ధీమాలో ఉన్నప్పటికీ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఓటమి చెందడం ఆ పార్టీలోకలవరం మొదలైంది.విశాఖపట్నం మహానగరంలో మొత్తం నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈస్ట్, వెస్ట్, సౌత్, నార్త్ అసెంబ్లీ స్థానాలుండగా వీటిలో టీడీపీ, జనసేన , బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలు విజయం సాధించారు. గతంలో వైసీపీకి గట్టి పట్టున్న స్థానాలను సైతం కూటమి సభ్యులు గెలుపొందారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు..

(మొదటి పేజి తరువాయి..)

తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. భారతదేశంలో వ్యవసాయ రంగం తర్వాత అధిక మంది ఆధారపడిన రంగం చేనేత రంగం అని అన్నారు. నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. చేతులు, కాళ్లు ఒకే పని మీద దృష్టి పెట్టి చేసే రంగం చేనేత రంగమని, కూటమి ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు ఎప్పుడు అండగా నిలుస్తుందని అన్నారు.

ఇక ఎమ్మెల్యే సృజన చౌదరి మాట్లాడుతూ.. చేనేత రంగం అభివృద్ధి కోసం అప్పటిలోనే గాంధీజీ, నెహ్రూజీ ఎంతో కృషి చేశారని, చేనేత ఉద్యమాలు సైతం చేశారని గుర్తుచేశారు. చేతివృత్తిని నమ్ముకొని జీవించే వారందరికీ ప్రభుత్వం నుంచి ఎప్పుడు మద్దతు ఇస్తామని పేర్కొంది. ఇక టీడీపీ ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేనేత కార్మికుల దినోత్సవం రోజు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. చేనేత కార్మికులపై వైసీపీ నేతలు రౌడీయిజం చేశారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ పేరుతో చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకునేలా చేశారని మండిపడ్డారు. "జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి చేనేత కార్మికులు అంటే ఆ వర్గం అంటే పడదు. చేనేతలకు చేయూతనిచ్చింది చంద్రబాబు మాత్రమే" అని అన్నారు.

## వినేశ్ ఫొగాట్ అనర్హత వేటుపై భారత్ అప్పీల్!

(మొదటి పేజి తరువాయి..)



ఆమెపై అనర్హత వేటు వేసింది. ఈ పరిణామంతో యావత్ భారతదేశం షాక్‌కు గురైంది. వినేశ్ ఫొగాట్ బంగారు పతకం తీసుకు వస్తుందని యావత్ భారతం ఎదురు చూస్తోందని ఆమె పెదనాన్న మహావీర్ ఫొగాట్ అన్నారు. 50 కిలోల విభాగంలో ఈ రోజు రాత్రి ఫైనల్లో ఆమె పోటీ పడాల్సి ఉంది. కానీ 50 కిలోల కంటే 100 గ్రాములు అధికంగా ఉండటంతో ఆమెపై అనర్హత వేటు పడింది. ఈ నేపథ్యంలో మహావీర్ ఫొగాట్ స్పందిస్తూ ఒలింపిక్స్‌లో రూల్స్ ఉంటాయని, కానీ ఎవరైనా రెజ్లర్ 50 లేదా 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉన్నా ఆడటానికి అనుమతిస్తారన్నారు. దేశ ప్రజలు ఎవరూ నిరాశపడవద్దని కోరారు. ఆమె ఏదో ఒకరోజు తప్పకుండా మెడల్ సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమెను తదుపరి ఒలింపిక్స్ కోసం సన్నద్ధం చేస్తానన్నారు. ఇది నిజం కాకపోతే బాగుండు అని మహీంద్రా గ్రూప్ అధినేత ఆనంద్ మహీంద్రా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# భద్రాద్రిలో జోరు వాన..



- లోతట్టు ప్రాంతాలు జలమయం- ఇరిగేషన్ అధికారుల వైఫల్యానికి బలైన రామాలయ ప్రాంత వ్యాపార వర్గాలు
- జలదిగ్బంధంలో కొత్త కాలనీలోని 75 కుటుంబాలు

భద్రాచలం రూరల్ ఏకధాటిగా కురిసిన జోరువానతో భద్రాచలం పట్టణంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు రామాలయ దేవస్థాన పరిసర ప్రాంతాలు జలమయమయ్యాయి. దాంతో వ్యాపారులకు తీవ్ర నష్టం జరిగింది. కొత్త కాలనీ, అయ్యప్ప కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీనికి ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గత వారం వరకు గోదావరి ప్రమాదకరస్థాయిలో ప్రవహించిన విషయం తెలిసిందే. అనంతరం గోదావరి ప్రవాహం తగ్గడంతో స్లూయిజ్ల వద్ద ఏర్పాటు చేసిన మోటర్లు తొలగించారు. బుధవారం కురిసిన వర్షంతో 23 ప్రాంతాల్లో ఇటు రెవెన్యూ అధికారులు గానీ, ఇరిగేషన్ అధికారులు గానీ పర్యటించకపోవడంతో స్థానిక ప్రజలు భయాందోళనలతో ఆర్తనాదాలు చేశారు. అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడంతో పాటు లాకుల వద్ద అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చప్టా దిగువ రెడ్డి సత్రం వద్ద ఉన్న స్లూయిజ్, కొత్త కాలనీ, కరకట్ట వద్ద ఉన్న స్లూయిజ్ల వద్ద మోటార్లు లేక ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వర్షపు నీటితో ఆయా ప్రాంతాలు జలమయమయ్యాయి. పునరావాస కేంద్రాల నుంచి సోమవారమే కొత్త కాలనీకి చెందిన 75 కుటుంబాలను అధికారులు ఖాళీ చేయించారు. బుధవారం కురిసిన భారీ వర్షానికి మరోసారి ఆ ప్రాంతం నీటిలో మునిగింది. ఇప్పటికే సర్వం కోల్పోయి ఇబ్బంది పడుతున్న కాలనీవాసులపై మరోసారి వర్షం ప్రతాపంతో మరింతగా చితికిపోయారు. అంతేకాక, రాజుపేట, జగదీష్ కాలనీ, ఏఎస్ఆర్ కాలనీల్లోని ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని కేకే ఫంక్షన్ ఎదురుగా డ్రయినేజీ కాలువలో ప్లాస్టిక్ బాటిల్స్ సేకరించడానికి వెళ్లిన ఓ వ్యక్తి కాలు జారిపడి గల్లంతయ్యాడు.

రామాలయ పరిసర ప్రాంతాలకు వరద

రామాలయ పరిసర ప్రాంతాల్లో ఊహించని వరదతో విస్తా కాంప్లెక్స్ వద్ద ఉన్న బొమ్మల దుకాణాల్లోకి వర్షపు నీరు చేరి లక్షల రూపాయల సరుకు నీటిపాలైంది. విషయం తెలుసుకున్న ఆర్డీఓ దామోదర్ హుటాహుటిన స్లూయిజ్ల వద్దకు వెళ్లి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి దిద్దుబాటు చర్యలు చేపట్టినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రభుత్వం వెంటనే విస్తా కాంప్లెక్స్ వద్ద ఉన్న వ్యాపారస్తులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. రామాలయ నిత్యాన్నదాన సత్రం లోకి వరద నీరు భారీగా చేరడంతో యాత్రికులు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రామాలయం పక్కనున్న కొండపై ఉన్న శ్రీ కుసుమ హరినాథ బాబా ఆలయంలోని కళ్యాణ మండపం భారీ వర్షంతో కుంగిపోయింది. ఆలయం కింద కొండను కొంతకాలంగా కొందరు తవ్వుకుంటూ వచ్చారు. ఈ నేపథ్యం లో హరినాథ బాబా ఆలయం కింద కొండ ఖాళీ అవటంతో కళ్యాణమండపం కుంగిపోతోంది. కళ్యాణ మండపం కింద పడిపోతే ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

### ఓపెన్ కాస్టో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కోయగూడెం ఓపెన్ కాస్టో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. చంద్రుగొండలో పాఠశాల గదుల్లోకి వర్షపు నీరు చేరింది. ఆళ్లపల్లి మండలం రాయిగూడెం గ్రామం వెళ్లే కిన్నెరసాని వాగుపై ఉన్న గ్రావెల్ కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అశ్వారావుపేట నుంచి వాగొడ్డుగూడెం రహదారిలో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఖమ్మం పట్టణంలో మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. సత్తుపల్లి మండలం గంగారం నుంచి రామానగరం వద్ద వాగు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి.

# దేశంలో తొలి సర్వే డ్రోన్‌గా గుర్తించిన కేంద్ర సర్కారు

**-ప్రత్యేక యాప్‌తో అనుసంధానం..**

**జియో ట్యాగింగ్‌తో ఫొటోలు**

**-గంటలో 100 ఎకరాల దాకా కొలతలు**

**-ఐఐటీ హైదరాబాద్ పరిశోధకుల రూపకల్పన**

కంది, ఆగస్టు 7: భూములను గొలుసులతో కొలవడం సంప్రదాయ పద్ధతి! దీనికి మనుషులు ఎక్కువే అవసరం. సమయమూ బాగానే పడుతుంది. ఎకరం-రెండకాలను కొలిచేందుకు గంటకు పైగా పడుతుంది. డిజిటల్ యంత్రాలు వచ్చేశాయ్.. కాబట్టి మనుషులు తక్కువ అవసరం.. సమయమూ కొంత తగ్గింది! మరి.. ఒకే ఒక గంటలో 100 ఎకరాల భూమిని సర్వే చేయగలిగేలా వ్యవస్థ ఏదైనా అందుబాటులోకొస్తే? అద్భుతమే కదా! ఆ వ్యవస్థ వచ్చేసింది. అదే.. డ్రోన్లద్వారా భూ సర్వే పద్ధతి! సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పరిశోధకులు భూములను సర్వే చేసేందుకు ప్రత్యేక డ్రోన్లను రూపొందించారు. ఈ డ్రోన్లను మార్కెట్లోకి ప్రవేశపెట్టడానికి ఐఐటీ-హెచ్‌లోని ఇంక్యూబేషన్ విభాగం అధికారులు క్రిస్టల్‌బాల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యంతో స్టార్టప్ కంపెనీ ప్రారంభించారు. ఈ డ్రోన్‌లను డీజీసీఏ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) అంగీకరించింది. భూముల సర్వేలో దీని పనితీరు పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం ఈ డ్రోన్లను సర్వే డ్రోన్లుగా గుర్తించింది. ఫలితంగా దేశంలోనే తొలి సర్వే డ్రోన్‌గా గుర్తింపు పొందింది. మోడల్-వీ పేరుతో తయారుచేసిన ఈ డ్రోన్లు సెకండ్‌కు 8 మీటర్లు ఎత్తుకు ఎగురుతాయి. ఒకసారి చార్జింగ్ చేస్తే 50 నిమిషాల పాటు గాలిలోనే ఎగరగల సామర్థ్యంతో వీటిని తయారు చేశారు. భూ సర్వేపై రూపొందించిన ఓ ప్రత్యేక యాప్‌ను అనుసంధానం చేస్తే గాల్లోకి ఎగిరి జియో టాగింగ్‌తో ఫొటోలు తీసి సర్వే హద్దుల వివరాలను పక్కాగా వెల్లడిస్తుంది. ఈ డ్రోన్ల తయారీ కోసం 32మంది ఏరోనాటికల్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్యోగులుగా నియమించుకున్నారు. ఈ డ్రోన్లతో భూ సర్వేలు అత్యంత వేగంగా చేయవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు. వీటితో పాఠశాల విద్యార్థులకు వివిధ రకాలుగా పాఠ్యాంశాలు కూడా బోధించవచ్చునని తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం రెండు నెలల క్రితం ఇదే స్టార్టప్ కంపెనీ ద్వారా 100 డ్రోన్లను కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఈ సర్వే డ్రోన్లు 300 వరకు అమ్ముడయ్యాయని తెలిసింది. అతి త్వరలోనే గాల్లో గంటసేపు ఎగిరే సామర్థ్యంతో పంట పొలాల్లో మందులు పిచికారి చేసే డ్రోన్లు, సర్వేలెన్స్ డ్రోన్లు అందుబాటులోకి రానున్నాయని పరిశోధకులు వెల్లడించారు. మంగళవారం సంగారెడ్డి పరిధిలోని కందిలో ఈ డ్రోన్లను ఐఐటీ-హెచ్ స్టార్టప్ కంపెనీ ఉద్యోగులు గాల్లోకి ఎగరవేసి వాటి పనితీరును పరీక్షించారు.



### డ్రోన్లతో సర్వే ఇలా..

భూ సర్వే కోసం తొలుత ఈ డ్రోన్‌లకు మొబైల్ ఫోన్‌లో 'మిషన్ ప్లానర్' లేదా 'ల్యాండ్ మెజర్‌మెంట్' యాప్‌లను అనుసంధానం చేయాలి. తర్వాత స్థలం యజమాని చూపించే భూమి హద్దులను బట్టి ఆ యాప్ ద్వారా ఒక బెంచ్ మార్కును గీస్తారు. ఆ యాప్‌లోని కేఎంఎల్ (కీహోల్ మార్కప్ లాంగ్వేజ్) ద్వారా హద్దులను గుర్తించి సర్వే చేయాలనుకున్న ప్రదేశాన్ని మొత్తం చతురస్రాకారంలో ఒక రూట్ మ్యాప్ తయారు చేస్తారు. ఆ మ్యాప్‌తో డ్రోన్‌ని గాల్లోకి వదులుతారు. కేఎంఎల్ ఆధారంగా ఆ డ్రోన్ తీసే ఫొటోలకు మిషన్ ప్లానర్ యాప్‌లో గూగుల్‌లోని సర్వే ప్రదేశం ఉన్న విలేజ్ మ్యాప్‌ను అనుసంధానం చేసి రిపోర్ట్ ఇస్తారు. ఈ సాంకేతికతతో గంటకు 100 ఎకరాలు సర్వే చేయవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు. ఈ డ్రోన్లతో భూముల సర్వేతో పాటు కొండలు, గుట్టలు, బురద ప్రాంతాలు, నీటి కుంటలు లాంటి ప్రదేశాల్లో సులువుగా కొలతలు తీయొచ్చు. డ్రోన్ కెమెరాల్లో వాడే కెమెరా మ్యాడ్యూల్‌ను బట్టి మైనింగ్‌లలో, పవర్ ప్లాంట్లు, రైల్వే ట్రాక్ కూడా సర్వే చేయొచ్చునని వారు తెలిపారు.

## జగన్ అక్రమాస్తుల కేసు విచారణ

(మొదటి పేజి తరువాయి..)

సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో చెప్పిన అంశాలు ఆశ్చర్యకరమని అన్నారు. కేసులు ట్రయల్ ప్రారంభం కాకుండా... ఇన్ని కేసులు ఎలా ఫైల్ చేశారని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. ఆరుగురు జడ్జిలు మారిపోయారు, రిటైర్ అయ్యారని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. కోర్టులో వచ్చిన ఆదేశాలు తప్పు అని, ఇంకో కోర్టులో ఇచ్చిన ఉత్తర్వులు తప్పు అంటూ కాలయాపన చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కోర్టుల ఉత్తర్వులు తప్పు అంటూ చేస్తున్న వ్యవహారానికి ట్రయల్‌కి సంబంధం లేదని వ్యాఖ్యానించారు. డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని, సాధారణ కార్యకలాపాలకు ఇది అడ్డంకిగా మారుతోందని రఘురామ కృష్ణరాజు తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టులో తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశ్చార్జ్ చేస్తున్నామని, ఎలాంటి అడ్డంకి తమకు రావడం లేదని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. కాగా జగన్ అక్రమాస్తుల కేసులో జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందు విచారణకు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు హాజరుకాలేదు. దీంతో ఇలాంటి కేసుల విచారణలో ఇప్పటికే సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ట్రయల్ జరుగుతుందని ధర్మాసనం పేర్కొంది. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. "ట్రయల్ కోర్టులు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఏంటో తెలుసుకుంటాయి. సీబీఐకి కూడా అవే నిబంధనలు వర్తిస్తాయని ఇప్పటికే చెప్పాం. నవంబర్ 11 నుంచి ప్రారంభం అయ్యే వారంలో లిస్ట్ చేయాలి" అని న్యాయమూర్తి ఆదేశించారు. కాగా వైఎస్ జగన్ కేసుల విషయంలో పెద్ద సంఖ్యలో వాయిదాలు తీసుకుంటున్నారని రఘురామకృష్ణ రాజు చెబుతున్నారు. ఆయన ఎన్నో కేసుల్లో నిందితుడిగా ఉన్నారని, అలాంటి వ్యక్తి కేసుల్లో ఇంకా కదలిక రావడంలేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో కేసులను త్వరితగతిన విచారించాలంటూ ఆయన సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు.

## తెలంగాణాలో కొత్తగా ఇంజెక్టబుల్స్ తయారీ యూనిట్..

(మొదటి పేజి తరువాయి..)

**సిరీస్ కైవసం చేసుకున్న శ్రీలంక ..**



ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీ రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ కేంద్రం ఉంది. సుమారు రూ. 70 కోట్లతో నెలకొల్పిన ఈ సదుపాయాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్ లో విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా వివింట్ కంపెనీ హైదరాబాద్లోనే తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది. పరిశోధన, ఆవిష్కరణ కేంద్రంతో పాటు తయారీ యూనిట్, మౌలిక సదుపాయాల కల్పనకు జీనోమ్ వ్యాలీలో 5.5 ఎకరాలను కొనుగోలు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ " జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా కంపెనీ ముందుకు రావటంపై సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని.. అవసరమైన రాయితీలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని చెప్పారు.

లేవుట్ భూముల్లోని తాత్కాలిక నిర్మాణాలను తొలగించిన హైడ్రా సిబ్బంది..

తెలంగాణలో అన్ని పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని, జీనోమ్ వ్యాలీ ఔషధ కంపెనీలను తప్పకుండా ఆకర్షిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలతో కొత్త కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, వివింట్ ఫార్మా కొత్త తయారీ కేంద్రం ఏర్పాట్లు తెలంగాణలో లైఫ్ సైన్సెస్ రంగం వృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రధానంగా అంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగాల్లో అత్యంత నాణ్యమైన ఇంజెక్టబుల్స్, ఔషధాలను ఈ కంపెనీ ఉత్పత్తి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా ఫార్మాస్యూటికల్ ఉత్పత్తుల తయారీకి అధునాతన తయారీ సామర్థ్యాలతో పాటు దేశంలోని నిపుణులకు ఉపాధినిచ్చేలా ఈ కంపెనీ ప్రయత్నిస్తోంది

## భూమి కొలతలు రికార్డుల కార్యాలయం ఏడి శ్రీనివాసులును ఘనంగా సన్మానించిన ఉద్యోగ సంఘ నాయకులు



హసన్ పర్తి మండలం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని భూమి కొలతలు మరియు రికార్డుల కార్యాలయంలో నూతనంగా ఇటీవల అసిస్టెంట్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.శ్రీనివాసులను. హనుమకొండ జిల్లా ల్యాండ్ సర్వేయర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల ఆధ్వర్యంలో పూలమాలలతో,పూల బుకెలతో,శాలువాలతో స్వీట్లతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏడి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ తాను గతంలో హైదరాబాద్, నిజామాబాద్,సంగారెడ్డి, మెదక్ జిల్లాలలో విధులు నిర్వహించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ల్యాండ్ సర్వేయర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎర్ర ప్రగడ, డి.ఐ.ఓ.ఎస్ సారంగపాణి,లాలు,ప్రవీణ్ కుమార్,మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం నాయకులు జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో దుర్గాప్రసాద్





నిజామాబాద్ **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** నిజాంబాద్ జిల్లా వర్ని మండలం లో కేజీ బీవీ విద్యాలయాన్ని తనిఖీ చేశారు మధ్యాహ్న భోజనం గురించి ఆరో తేదీ విద్యార్థులను తో పాటు డీఈఓ మధ్యాహ్న భోజనం చేశారు విద్యార్థినుల లను సమస్యలపై అడిగి తెలుసుకున్నారు ఇలాంటి సమస్యలు లేవని వారు చెప్పడంతో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు

## సమతా సైనిక దళ్ ఆదర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టిపిసి ఎఫ్సిఐ కూడలిలో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు ,నివాళులు అర్పించారు.



రామగుండం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** మంగళవారం ప్రజాస్వామిక ఉద్యమకారుడు గద్దర్ అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ , తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, నేతకాని మహర్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నరసయ్యలు అన్నారు. మంగళవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టిపిసి ఎఫ్సిఐ కూడలిలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ,ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి వారు హాజరై, గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. "పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా పోరు తెలంగాణమా" అంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. గద్దర్ పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి, ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని పేర్కొన్నారు. తెలంగాణ ధూమ్ ధూమ్ ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని అన్నారు. పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ తన పుట్టిన నుండి తుది శ్వాస విడిచే వరకు ప్రజల్లో ఉంటూ, ప్రజల కోసం తన గొంతు వినిపించారని తెలిపారు. నేటి యువతరం వారి స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు భరత్ గౌడ్, చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాధరవేణి మధు, దొడ్డే శ్రీనివాస వర్మ, పుట్ట సుధాకర్, రాకం శ్రీనివాస్, దూట అరుణ్ కుమార్ ఆత్రం హరీష్, జనగామ రాజన్న, ఎఫ్ సి ఐ క్రాస్ ఆటో యూనియన్ నాయకులు కుమార్, శ్రీనివాస్, రాజు ,రవి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురం గ్రామ సమస్యలు పరిష్కరించండి ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



టి నరసాపురం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ .నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామస్తులు పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు కృష్ణాపురం గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది గ్రామంలో రోడ్లు చాలా అధ్వానంగా తయారయ్యాయని ఎమ్మెల్యేకు చెప్పడం జరిగింది,అలాగే వర్షాకాలం దోమల బెడద చాలా ఎక్కువగా ఉందని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా జ్వరాలు బారిన పడుతున్నారని ఎమ్మెల్యేకు వివరణ ఇచ్చారు, పైపు లైన్లు మరియు సిసి రోడ్లు డ్రైనేజీ గురించి వినతిపత్రం అందజేయడం జరిగింది ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కృష్ణాపురం గ్రామంలో త్వరలో పర్యటించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భూక్య రాము వార్డు మెంబర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది, భూక్య సుబ్బారావు, భూక్య శివ, భూక్య వాలి, భూక్యా బాబురావు, జరపాల హరి, జరపాల సాయిబాబు, ధారావత్ రాము, గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి.

## గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు పిలుపు.



రాజవొమ్మంగి, **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** ఈ నెల 9న గిరిజన సంఘం,ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో రాజవొమ్మంగిలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసి ప్రజాప్రతినిధులు, అధికారులు,ఆదివాసీలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ వంతు బాలకృష్ణ లు అన్నారు, స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం వద్ద ఆదివాసి సంఘాల నాయకులు ఆదివాసి,ఉద్యోగులు ప్రజాప్రతినిధులు,ఆదివాసి దినోత్సవ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా లోతా రామారావు వంతు బాలకృష్ణ లు మాట్లాడుతూ, రాజవొమ్మంగిలో ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో అందరూ ఆదివాసి జేఏసీ నాయకులు,ఉద్యోగ,ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు గిరిజనలు పెద్ద సంఖ్యలో అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులు వజ్రపు అప్పారావు,తొంట ఆదినారాయణ,కొండ్ల సూరిబాబు,చీడి శివ,దాసరి పైడిమల్లు,పి రమణ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఉన్నతాధికారు



పోలవరం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఆదివాసి దినోత్సవ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు పురం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్య అతిధిగా విచేయుచున్నారు... కావున హెలిపాడ్ మరియు సభ ప్రాంగణం పరిశీలనకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు టీడీపీ ఇంచార్జి బోరగం శ్రీనివాస్ జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ పాల్గొని పర్యవేక్షించారు.. తదనంతరం ఆఫీస్ నందు జరగబోయే ఆదివాసీ దినోత్సవం గురించి అధికారులతో సమీక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు .. కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం మరియి పోలవరం మండల అధ్యక్షులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు...



# యాంటీ డ్రగ్ యాంటీ టోబేకో పై విద్యార్థులకు అవగాహన

## -డ్రగ్స్ వాడటం జీవితాలు సర్వనాశనం

## -డ్రగ్స్ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి జీవితాలు బాగుచేసుకోండి




రేపల్లె **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** డ్రిక్స్, పొగాకు ఉత్పత్తులు వాడితే శరీరంలోకి రుగ్మతలు చేరడమే కాకుండా జీవితాలు చిన్నాభిన్నమవుతాయని ఐ ఆర్ ఐ ఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రె బ్బాఅన్నారు. బుధవారం



స్థానిక రేపల్లె క్రైస్తవ కళాశాల లో యాంటీ డ్రగ్స్ యాంటిపుగా ఉత్పత్తులపై విద్యార్థులకు అవగాహన జరిగింది. ఈ సందర్భంగా జాన్ రెబ్బా మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం ద్వారా శరీరంలోని అవయవాలు పాడైపోతాయని,జీవితాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు.వాటికి దూరంగా వుండాలన్నారు . ఈకార్యక్రంలో ప్రిన్స్ పాల్ జాని రెబ్బా ,అధ్యక, అద్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .

## గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.



ఎటపాక **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లాఎటపాక మండలం. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విపరీతంగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు, కాలువలు, చెరువులు, అలుగులు, బాగా పొంగి పొర్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కావున ప్రజలు అటువైపునకు వెళ్లకూడదని సూచించారు. అంతేకాకుండా వాగులు చెరువుల వద్ద సెల్ఫీలు దిగడం కూడా ప్రమాదకరమని సూచించారు. ఈ భారీ వర్షాల కారణంగా ఆస్తమానం తడవడం వలన విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కావున, ప్రజల గోరువెచ్చని నీళ్లు త్రాగడం, వేడి ఆహార పదార్థాలు తినడం వంటి జాగ్రత్తలు పాటించాలి. అంతేకాకుండా ఎలక్ట్రిక్ వస్తువులు, తడి కరెంటు స్తంభాల తో జాగ్రత్త, ఈ భారీ వర్షాల నేపథ్యంలో వాగులు వంకలు దాటడానికి ఎట్టి పరిస్థితుల్లో ప్రయత్నం చేయవద్దని మరియు అత్యవసరమైతే తప్ప ప్రజలను బయటకి రామాకండి అని సూచించారు.

# టీ .నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సేవలు మెరుగుపరచాలి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి వినతిపత్రం అందజేసిన కూటమి నాయకులు



ఏలూరు జిల్లా టీ .**ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సేవలు మెరుగుపరచాలని కోరుతూ టీ నర్సాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త మరియు కూటమి ఆచంట అనిల్ అధ్యక్ష జనసేన నాయకుల అధ్యర్యం లో పోలవరం ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు కి జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లో ఆయన స్వగృహంలో వినతి పత్రం అందజేసినట్లు సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ పరిధిలోని టీ. నర్సాపురం మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రైమరీ హెల్త్ సెంటర్) లో వైద్య సేవలు మెరుగుపరచాలని మండల ప్రజలు కూడా అదే అభిప్రాయాన్ని వెలిబుస్తున్నారన్నారు,ఉదాహరణకు మంగళవారం ఉదయం టి .నర్సాపురం మండల పరిధిలోని బండి వారి గూడెం శివారు ప్రకాష్ నగర్ కు చెందిన గిరిజన వివాహిత మహిళ బాలింత వగ్గెల అలివేలు మంగ (23) కు వైద్య సేవలు అందజేయటంలో నిర్లక్ష్యం వహించారన్నది మృతురాలి కుటుంబ సభ్యుల ఆరోపణ ఈ నేపద్యంలో అదేవిధంగా టీ .నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, మండల పరిధిలోని అనేక గ్రామాలకు చెందిన ప్రజలు వైద్య సేవల కొరకు టీ .నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి)పైనే ఆధారపడ్డారని వ్యవసాయ ప్రాంతం కావడంతో అనారోగ్యం బారిన పడినా పాము కాటుకు గురైన ప్రమాదాలు జరిగినా కూడా వారికి ప్రాథమిక వైద్య చికిత్స అందజేసి ప్రాణాలు కాపాడే స్థాయిలో వైద్య సేవలు ఉండాలని అత్యవసర పరిస్థితులలో ఎటైనా వెళ్లాలన్న రోడ్లు కూడా బాగా లేవని ఆయన అభిప్రాయపడ్డారు, వీటితో పాటు పాము కాటు కుక్కకాటు యాంటీ స్నేక్ వ్యాక్సిన్, యాంటీ ర్యాబీస్ వ్యాక్సిన్ లు కూడా ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలని కోరారు, మరియు వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ఆసుపత్రిలో అన్ని విధాల మందులు, అన్నివేళలా వైద్యులు కూడా అందుబాటులో ఉండేలా చూడాలని మా ప్రజల చిరకాల కోరిక వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టిన తర్వాత టీ. నర్సాపురం-చింతలపూడి మరియు ఇతర రోడ్లు కూడా బాగుపడేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశామన్నారు ఈ కార్యక్రమంలో టీ .నర్సాపురం జనసేన నాయకులు పాలేటి సత్తిబాబు, టిడిపి నాయకులు ఆచంట అనిల్ కుమార్ (బాబీ) పెద్దిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

## -చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చేయూతను అందించాలి

## -ప్రభుత్వం చేనేత ఉత్పత్తులకు 20 శాతం రిబేట్ ప్రకటించాలి




రేపల్లె **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి విక్రయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ కోటయ్య గౌతరపు వెంకట సుబ్బారావు కవితరపు వీర రాఘవయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కౌతారపు వెంకట్ నాంచారయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆనాడు విదేశీ వస్త్రాలు వద్దు స్వదేశీ చేనేత వస్త్రాలు ముద్దు అని పిలుపునిచ్చారని తెలియజేశారు 1905 ప్రారంభమైన జాతీయ చేనేత దినోత్సవం ఇప్పటికీ కొనసాగుతుందన్నారు ప్రభుత్వాలు స్పందించి చేనేత అభివృద్ధికి తోడ్పడాలన్నారు సొసైటీలలో నిల్వ ఉన్న చేనేత ఉత్పత్తులను ఆప్కో ద్వారా కొనుగోలు చేసి చేనేత పరిశ్రమను ఆదుకోవాలని అన్నారు ఇప్పటికి ఇసుకపల్లి చేనేత సొసైటీకి 12 లక్షల రూపాయలు ఆప్కో నుండి రావాల్సి ఉందన్నారు ప్రస్తుతం ఇసుకపల్లిలో ఉన్న సొసైటీలో 25 లక్షల మేర ఉత్పత్తులు నిలిచిపోయి ఉన్నాయన్నారు ప్రభుత్వం ఈ ఉత్పత్తులపై తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా నలుగురు సీనియర్ కార్మికులను సన్మానించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ అడిగోపుల వీరశంకర్ సంఘం కార్యవర్గ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు

# ఆదివాసీలపై దాడులను ఆపాలి పౌరహక్కుల సంఘం.



పొన్నూరు **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఆదివాసీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాల హత్యాకాండ అమానుషం అని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని మానవ హక్కుల వేదిక కార్యాలయంలో బుధవారం ఈ విషయమై ప్రజా సంఘాల నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని ఆదివాసీల నివాసం ప్రాంతంలో ఉన్న లక్షల కోట్ల విలువ చేసే ఖనిజ నిక్షేపాలను కార్పొరేట్ శక్తులైన అంబానీ, అదానీలకు కట్టబెట్టేందుకు కేంద్రంలోని మోడి ప్రభుత్వం, ఛత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ 'కగార్' పేరుతో ఆదివాసీలపై సాయుధ బలగాలతో దారుణ, మారణ కాండలకు పాల్పడుతుందన్నారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆదివాసీలను హతమార్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ సంఘటనలపై ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులను సైతం నిజనిర్ధారణకు వెళ్ళకుండా అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ఆదివాసీల మౌలిక సమస్యలు పరిష్కారించలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పసిబిడ్డలను కూడా ఆధునిక ఆయుధాలతో కాల్చి తల్లిదండ్రులకు గర్భశోకానికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా ఈ నెల 9, 10 తేదీలలో హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అఖిల భారత సదస్సును విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరపత్రాలు ఆవిష్కరించిన వారిలో జి యస్ రాయల్ రాష్ట్ర నాయకులు (మానవ హక్కుల వేదిక), కె.కృష్ణ రాష్ట్ర కార్యదర్శి (కుల నిర్మూలనా పోరాట సమితి), తమలపాకుల సుబ్బారావు రాష్ట్ర కమిటీ సభ్యులు (దేశ భక్త ప్రజాతంత్ర ఉద్యమం), బలగాని వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు (గుడిసె వాసుల సంఘం), షేక్ సుభాని (అంబేద్కరిస్టు), కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా కమిటీ సభ్యులు తిరువీధుల కోటేశ్వరరావు, మన్నం కిషోర్, చలంచర్ల కిరణ్ కుమార్, స్వామి, తదితరులు ఉన్నారు.

# బిడ్డకు తల్లిపాలు శ్రీరామరక్ష డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు





నార్పల, **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** మండలం సెక్టార్ మసీదు కట్ట 2 అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ భారతి , ఆదేశాల మేరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగినది సూపర్వైజర్ సునాలేని మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు శ్రీరామరక్ష బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు త్రాగించాలి బిడ్డకు ఏ వ్యాధులు వచ్చినా తట్టుకునే శక్తి వస్తుంది డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు గర్భవతి అయిదు నెలల నుంచి అవగాహన కల్పించడం బిడ్డకు ఆరు నెలలు పూర్తిగా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని పాలిచ్చు తల్లి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని గర్భవతి నుండి బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు వెయ్యి రోజులు అంటారు బిడ్డకు అదన ఆహారం ఇస్తూ తల్లిపాలు కంటిన్యూ చేయాలి గర్భవతులకు బాలింతలకు తల్లిపాల వారోత్సవ సందర్భంగా అవగాహన కల్పించడం జరిగినది పాల్గొన్నవారు సూపర్వైజర్ సునాలేని , అంగన్వాడీ కార్యకర్త వెంకటలక్ష్మి,, తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపొందించండి.

## -స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో ప్రణాళిక రూపొందించాలి.

## -ప్రజల సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకోండి.

## -జిల్లా కలెక్టర్ డా. జి. సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,**ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** ప్రజలకు పూర్తి మౌళిక వసతులను కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు భవిష్యత్ అవసరాలు ప్రజల సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామ సమగ్రాభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అధికారులను ఆదేశించారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి చేపట్టవలసిన ప్రణాళికలపై బుధవారం జిల్లా కలెక్టర్ జి. సృజన కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్, ఆర్‌డబ్ల్యుఎస్, డ్వామాలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేకంగా ప్రస్తావించి దిశ నిర్ధేశం చేయడం జరిగిందన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడంలో అధికారుల ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. ప్రజల ప్రస్తుత సామాజిక అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి రాబోయే మూడు సంవత్సరాలలో చేపట్టి పూర్తి చేయాల్సిన పనుల నివేధికను రూపొందించాలన్నారు. మౌళిక వసతుల్కైన రహదారులు, డ్రైయిన్లు, వీధి దీపాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి దశల వారిగా కలర్ కోడ్‌లతో ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ప్రస్తుతం చేపట్టి పూర్తి చేయాల్సిన పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. 2025 మార్చి నాటికి ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయిలను ఏర్పాటు చేసే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. డ్రైయిన్ల నిర్మాణంలో శాస్త్రీయ దృక్పధాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. జాతీయ ఉపాధి హామి పథకం కింద ఈ ఏడాది ఇంకనూ 22 లక్షల పనిదినాల లక్ష్యం ఉందన్నారు. లక్ష్యాన్ని సాధించేందుకు నెలకు 3 లక్షల పని దినాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామి పనులలో కూలీలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేసి పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని పనుల ప్రగతిని ప్రతి రోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేస్తానన్నారు. ప్రతి మండలానికి కేటాయించే నిధులతో పాటు, డియంఎఫ్ నిధులను కూడా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల సామాగ్రాభివృద్ధికి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సేవలందించి అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ జి. సృజన సూచించారు. సమావేశంలో డ్వామా పిడి జె. సునీత, పంచాయతీ రాజ్ ఎస్ఇ అక్కినేని వెంకటేశ్వరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డివి రమణ, జిల్లా పంచాయతీ అధికారి ఎన్.వి.శివ ప్రసాద్ యాదవ్, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, రూరల్ డెవలప్‌మెంట్, ఆర్‌డబ్ల్యుఎస్, డ్వామా అధికారులు పాల్గొన్నారు. డిఐపిఆర్‌వో ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ వారిచే జారీ చేయడమైనది.



# మొక్కలను పెంచడం, మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,మనందరి బాధ్యత,,



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం,**ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో గల చిన్న పెద్ద చెరువు నందు స్వచ్ఛదనం పచ్చదనం లో భాగంగా మూడవ రోజు ఇరిగేషన్ అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి అధికారులు,డివిజన్ నాయకులు,ప్రజలతో కలిసి మొక్కలను నాటిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా అందరం ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పొందవచ్చు అంటూ స్వచ్ఛదనం పచ్చదనం అందరి సామాజిక బాధ్యత అని అన్నారు.మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వర్షాలు విరివిగా పడి పాడి పంటలతో అందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారని ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలి అన్నారు.చెరువులోకి మురికి నీరు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.చిన్న పెద్ద చెరువు కబ్జాకు గురికాకుండా రక్షించి, సుందరికరించి అందంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.చెరువు సుందరికరణ పనుల వలన ప్రజలకు ఆహ్లాదకరమైన స్వచ్ఛమైన వాతావరణం కలిపించడం జరుగుతుంది అన్ని అన్నారు. చెరువుల సంరక్షణ పైన ప్రత్యేకమైన దృష్టి సారించి వాటిని అభివృద్ధి చేస్తూ వస్తున్నామన్నారు.ఈ చెరువుల సంరక్షణ తాలూకు భవిష్యత్తు కాలంలోనూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.అనంతరం డెంగ్యూ,మలేరియా వ్యాధులు రాకుండా దోమల నిర్ములన కోసం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, చేతుల మీదుగా ఆయిల్ బాల్స్ ను చిన్న పెద్ద చెరువు మరియు డ్రైనేజీ లో వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్, ఇరిగేషన్ ఏఈ నాగరాజు ,ఎంటమాలజీ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్గనైజర్ శ్రీకాంత్,జి.హెచ్.ఎం.సి అధికారులు,డివిజన్ నాయకులు,గోపనపల్లి గ్రామం వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో సిసి రోడ్లు, ప్రహరీ గో డా శంకుస్థాపన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి గతో కలిసి పాల్గొన్న..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 7 శంకర్పల్లి **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి,శంకుస్థాపన కార్యక్రమాలు మరియు ప్రారంభోత్సవల లో మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకరపల్లి పట్టణ కేంద్రంలో 20 లక్షల నిధులతో ప్రహరి గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, 42 లక్షల నిధులతో సిసి రోడ్డు ప్రారంభోత్సవం మరియు అండర్ డ్రైనేజీ నిర్మానికి 11 లక్షల నిధులతో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ , పురపాలక ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రావణమాసంలో కనకదుర్గమ్మ తల్లికి గొర్రెపోతు మొక్కుబడి దుర్గ ప్రసాద్ మాదిగ





హసన్ పర్తి మండలం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** గ్రామ ప్రజలు బాగుండాలని కనకదుర్గమ్మకు మొక్కుగా గొర్రెపోతు తో తీర్చుకుంటున్న గ్రామస్తులు ఎల్లాపూర్ గ్రామంలో శ్రావణమాసం వచ్చింది కనుక గ్రామ ప్రజల తో పాటు పిల్లలను పెద్దలు పాడిపంటలను చల్లగా కాపాడాలని గ్రామస్తులందరూ ఆయుష్ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కనకదుర్గమ్మ తల్లిని ప్రార్థిస్తూ ఇదే సందర్భంలో ప్రభుత్వ భూములు కూడా రక్షించబడితే మా గ్రామానికి ప్రభుత్వంతోపాటు గ్రామ ప్రజలకు ఉపయోగపడుతుందని శ్రావణమాసంలో అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం కలిగి ఆ తల్లి అయిన కనకదుర్గమ్మ కు, గొర్రెపోతుతో మొక్కులు చెల్లించుకున్న గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో వెలిసోజు రవీంద్ర చారి,వెలి సోజు రాజయ్య చారి,వెలిసోజు వీర బ్రహ్మచారి,వె లిసోజు పాపయ్య చారి,వెలిసోజు మురళీధర్ చారి,జూపాక రవీంద్ర చారి, రేనుకుంట్ల చిరంజీవి,గడ్డం శ్రీనివాస్, గడ్డం ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారి భూసేకరణ భూములలో పంటలు పండించవద్దు.....

-భూ సేకరణ చెల్లింపులను వేగవంతంగా పూర్తి చేయాలి....

-ఆర్బిట్రేషన్ ద్వారా రైతులకు మెరుగైన పరిహారం అందజేత....

-వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి భూసేకరణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులు నెల రోజులలో ప్రారంభమవుతాయని, ఈ ప్రాజెక్టు కింద నిర్వహించిన భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులు భూములలో వానాకాలం పంటలు సాగు చేయవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి భూ సేకరణ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరంగల్ మంచిర్యాల 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి మంథని, ముత్తారం, రామగిరి పరిధిలోని 16 గ్రామాలలో దాదాపు 1400 మంది రైతులకు చెందిన 500 ఎకరాల భూసేకరణ చేస్తున్నామని, ఇప్పటి వరకు 300 మంది రైతులకు 5 కోట్ల పరిహార సొమ్ము చెల్లింపు చేశామని అన్నారు. రైతులకు భూసేకరణ పరిహార సొమ్ము చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. ఆర్బిట్రేషన్ ప్రక్రియ ద్వారా రైతులకు మెరుగైన పరిహారం అందుతుందని, దాదాపు ఎకరానికి 20 లక్షల వరకు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఆర్బిట్రేషన్ కు రైతులు ముందుకు వచ్చే విధంగా తహసీల్దార్లు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో గ్రామాల వారీగా సేకరించాల్సిన భూమి పై తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత భూమిని జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూ సేకరణ కింద కోల్పోతున్న 500 ఎకరాలలో ప్రస్తుత వానాకాలం పంట సాగు చేయడానికి వీలు లేదని, ఈ భూములలో ఎటువంటి పంటలు వేయవద్దని, నెల రోజుల వ్యవధిలో జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, ఈ భూములలో పంట వేస్తే ఎటువంటి నష్టపరిహారం చెల్లించడం జరగదని, ఈ అంశాన్ని రైతుల కు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం మంథనిలోని 50 పడకల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో జరిగే ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్, సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఆసుపత్రి తనిఖీలు గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చేనేత రంగాన్ని ఆదుకోవాలి

అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆనందం



హసన్ పర్తి మండలం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** చేనేత సంఘాల బలవపేతానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలి హసన్ పర్తి కమలాపూర్ మండలాల్లో చేనేత దినోత్సవ వేడుకలు,సీనియర్ కార్మికులకు సన్మానం,పండ్ల పంపిణీ ప్రభుత్వాలు, పాలకులు చేనేత రంగంపై చిన్నచూపు చూస్తూ వివక్షణ కొనసాగిస్తున్నాయని రాష్ట్రంలోని చేనేత సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ సర్కార్ నడుం బిగించాలని అఖిల భారత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ప్రపంచ చేనేత దినోత్సవం పురస్కరించుకొని హసన్పర్తి చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘంలో వేడుకలను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం సీనియర్ చేనేత కార్మికులను ఘనంగా శాలువాతో సన్మానించి పండ్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత రంగం మరింత అభివృద్ధి పదంలో ముందుకు సాగాలంటే ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత సంఘాల్లో సరైన పనులు లేక కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని. మరి కొంతమంది కార్మికులు చేసేందుకు పని లేక కూలీలుగా మారుతుండగా ఇంకొంతమంది ఆర్థిక ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రభుత్వానికి గుర్తు చేశారు. చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణకు సంక్షేమ పథకాలను అమలు చేసి రైతులకు రుణమాఫీ చేసినట్లే చేనేత కార్మికులకు పద్మశాలిలకు, రుణాలు అందజేయాలని కోరారు. చేనేత పనిచేసి ఎముకల గూళ్ళగా మారుతున్న కార్మికులకు ప్రత్యేక వైద్య చికిత్స అందించాలని సూచించారు.అలాగే కమలాపూర్ మండల కేంద్రంలో చేనేత కార్మికులు చేనేత దినోత్సవం పురస్కరించుకొని ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించి నినదించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైద్యం రాజ్ గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, కార్యదర్శి సట్కూరి సంతోష్, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్ ,హసన్పర్తి పద్మశాలి సంఘం అధ్యక్షులు కేదాసి రాకేష్, విద్యాసాగర్, కార్మికులు పాల్గొన్నారు.

# నీటి నిల్వలను పూర్తి స్థాయిలో తొలగించాలి...

-రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చి వేయాలి...

-రామగిరి మండలంలో "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమాన్ని పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ....



రామగుండం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమం క్రింద నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ రామగిరి మండలం రత్నాపూర్, పన్నూరు గ్రామాలలో జరుగుతున్న "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామాలలోని సోప్ కిట్లు, డంపింగ్ యార్డ్ , మురికి కాలువలో శుభ్రం చేయడం తదితర పనులను అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుత, "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా మురికి కాల్వలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, నీరు అధికంగా నిలిచే లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన ట్రెంచ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు అధికమై సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, మన జిల్లాలో ఎక్కడ నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, ఇండ్లలో కూడా పాత కూలర్లు టైర్లలో, మీరు ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోనేలా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి వేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో అవసరమైన చోట సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య విధానం, ఉన్నత విద్య కై ప్రభుత్వ చేయూత పై అవగాహన....




యువతులకు ప్రేమతో రుతుప్రేమ అవగాహన... మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి టౌన్ లోని శ్రీ చైతన్య వోకేషనల్ కళాశాల నందు ఉన్నత విద్య , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్కాలర్షిప్ పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ. ఉన్నత విద్యలో వస్తున్నటువంటి మార్పులు , ప్రభుత్వ స్కాలర్షిప్ యొక్క ప్రాముఖ్యత, చదువుకు డబ్బు ఎప్పుడు సమస్య కాదని, ప్రభుత్వం చాల రకాల స్కాలర్ షిప్ లు అందిస్తుందని, మహిళలలో వచ్చే రకరకాల వ్యాదులు,రుతు క్రమం , పరిశుభ్రత గురించి మహిళా సాధికారత నేపథ్యం గురించి విద్యార్థులతో చర్చించారు. అలాగే జెండర్ స్పెషలిస్టులు జే. సుచరిత సీ.హెచ్. స్వప్న మాట్లాడుతూ లింగ వివక్షత, లింగ నిర్ధారణ, టోల్ ఫ్రీ నెంబర్లు, సైబర్ నేరాల గురించి వివరించారు.




స్పెషలిస్టు ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య రాణి మాట్లాడుతూ. సంక్షేమ పథకాలు వాటి ఆచరణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్ ,వైస్ ప్రిన్సిపాల్ మహేందర్,అధ్యాపకులు సుదీర్, మనోజ్,రవి,క్రిష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి...

-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి....

-2023-24 సిఎంఆర్ రైస్ డెలివరీ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సివిల్ సప్లై మంత్రి....



రామగుండం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** రైస్ మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి 2023-24 సంవత్సర ఖరీఫ్, రబీ వడ్ల సిఎంఆర్ రైస్ డెలివరీ పై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్తో కలిసి జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 2023-24 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ రబీ సీజన్లో సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లుల వారీగా సిఎంఆర్ రైతు డెలివరీ లక్ష్యాలు కేటాయించడం జరిగిందని, వీటిని రైస్ మిల్లులు సకాలంలో పూర్తిచేసేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైస్ మిల్లుల లక్ష్యాల పూర్తి పై అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రైస్ డెలివరీ గడువులోగా అందించేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. 2024-25 వానాకాలం సాగు క్రింద జరుగుతున్న వరి పంట సాగు విస్తీర్ణం, రాబోతున్న ధాన్యం దిగుబడి తగిన విధంగా ధాన్యం కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ , జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించిన- సిడిపిఓ అలేఖ్య...



రామగుండం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని మురుమూరు, ఎల్లంపల్లి గ్రామపంచాయతీల అంగన్వాడి కేంద్రాల పిల్లలకు, గర్భిణీలకు ముర్ ముర్ మోడల్ లో అంగన్వాడి కేంద్రంలో పెండ్యాల విమల అధ్యక్షతన గర్భిణీలకు శ్రీమంతాలు చేసి పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సిడిపిఓ అలేఖ్య, అంతర్గాం మండల ప్రజా పరిషత్ గ్రామపంచాయతీ మండల అధికారి బైరి వేణుమాధవ్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది .ఈ సందర్భంగా సిడిపిఓ అలేఖ్య మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల భాగంగా గర్భిణీలకు పూలు పండ్లతో తెలుగు సాంప్రదాయంగా శ్రీమంతం చేయడం జరిగింది. అలాగే పిల్లలకు అన్న ప్రసన్న, పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం, తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే గ్రామంలోని ప్రతి ఒక్క గర్భిణీలు,బాలింతలు అంగన్వాడి కేంద్రం కు వచ్చి ప్రతి నెల వచ్చే గుడ్లు, పాలు తీసుకొని వారు ఆరోగ్యంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని తల్లి ముర్రు పాలు పిల్లలకు చాలా ప్రాముఖ్యతనిస్తుందని, ప్రతి గర్భిణీ కూడా తల్లిపాలను ఇవ్వాలని, పిల్లలను తప్పక ప్రతిరోజు స్కూలుకు పంపించాలని తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు తెలిపారు .అనంతరం నూతనంగా వచ్చినటువంటి సిడిపిఓ అలేఖ్య కు అంతర్గాం మండల ప్రజాపరిషత్ గ్రామ మండల అధికారి బైరి వేణుమాధవ్ కు, అంతర్గాం అంగన్వాడి సూపర్వైజర్ అంజలి కి అంగన్వాడి టీచర్ పెండ్యాల విమల శాలువలతో ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిడిపిఓ అలేఖ్య, మండల ప్రజా పరిషత్ అధికారి బైరి వేణుమాధవ్, అంగన్వాడి సూపర్వైజర్ అంజలి, గ్రామపంచాయతీ కార్యదర్శి కమల, అంగన్వాడి టీచర్స్ పెండ్యాల విమల, కమ్మల గాయత్రి, భారతి, కవిత, ఏ ఎన్ ఎం లు ఎం. అన్నపూర్ణ, ఎం శిరీష, ఆశ వర్కర్లు పెసరిజ్యోతి, మగ్గిడి శిరీష, స్రవంతి, కారోబార్ విద్యాకర్, పీతాంబర్, కమిటీ సభ్యులు ఆర్ లావణ్య, స్వాతి, సంతోషి ,మహిళా గ్రూప్ సభ్యులు, తల్లులు, పిల్లలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లుల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి





హసన్ పర్తి మండలం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గ్రామ దేవతల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి, పోచమ్మ, మైసమ్మ, పెద్దమ్మ తల్లుల చల్లని చూపులు భక్తులపై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, పిల్లాపాపలతో, ఆయుష్ ఆరోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అమ్మవారిని వేడుకున్నారు. 54 వ డివిజన్ పోచమ్మ కుంటలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున డప్పుచప్పులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. మహిళలు ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో బోనాలను చేసి, మొక్కులు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, సంఘం సభ్యులు కందికొండ వేణుగోపాల్, అశోక్, శ్రీను, సదానందం, జనార్దన్, కొమురయ్య, శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు నరెడ్ల శ్రీధర్, కేశోజు ప్రణయ్పాల్గొన్నారు.

## వాగునీటిలో సాహస ప్రయాణం



వి.ఆర్.పురం, **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** మండల కేంద్రం నుండి అన్నవరం వాగు పై నుండి చింతూరు మీదగా 15 గ్రామాలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారు ఒక్కసారిగా పొంగిన వాగుతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. బుధవారం ఎడతెరిపిలేని భారీ వర్షానికి అన్నవరం వాగు ఉప్పొంగే ప్రవహించింది. దీంతో రాకపోకలు స్తంభించిపోయాయి. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు కొండల్లో కోనలు సెలయేర్లనుంచి వచ్చే నీరు తో ఒక్కసారిగా రోడ్డు వరకు నీరు చేరి ప్రజల సన్న జీవనం స్తంభించిపోయింది. రోజువారి పనుల నిమిత్తం ఉమ్మడివారం నుండి అన్నవరం రావడం కోసం వాగునీటిలో సాహస ప్రయాణం చేయవలసి వచ్చింది. ఉదయం నుండి అవతల చిక్కుకొని ఉన్నామని ఎప్పటికీ వాగు తగ్గలేదని తప్పని పరిస్థితి లో ఇంటి చేరుకోవడం కోసం ఆ నీటిలో ప్రయాణం చేశామని అక్క ప్రజలు అంటున్నారు. మరోపక్క , సీతంపేట ముద్దులగూడెం మధ్యలో ఉన్న మరో చాప్త పై నీరు ప్రవహిస్తూ ఉండటం తో సుమారు నాలుగు గ్రామాలకు చెందిన వాహనా రాకపోకలు నిలిచిపోయాయి.

## తల్లుల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



హసన్ పర్తి మండలం **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గ్రామ దేవతల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి, పోచమ్మ, మైసమ్మ, పెద్దమ్మ తల్లుల చల్లని చూపులు భక్తులపై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, పిల్లాపాపలతో, ఆయుష్ ఆరోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అమ్మవారిని వేడుకున్నారు. 54 వ డివిజన్ పోచమ్మ కుంటలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున డప్పుచప్పులతో నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. మహిళలు ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో బోనాలను చేసి, మొక్కులు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, సంఘం సభ్యులు కందికొండ వేణుగోపాల్, అశోక్, శ్రీను, సదానందం, జనార్దన్, కొమురయ్య, శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు నరెడ్ల శ్రీధర్, కేశోజు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం




అమరచింత (వనపర్తి జిల్లా) **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** జాతీయ చేనేత దినోత్సవాన్ని వనపర్తి మక్తల్ అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం చేనేత కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో అమరచింతకు చెందిన దేవరకొండ లచ్చన్న చింతన్న తోపాటు పలువురు సీనియర్ చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అమరచింత చేనేత సంఘం నాయకులు మహంకాళి విష్ణు దేవరకొండ మోహన్ శాలువా పూలమాలతో సన్మానించి మెమోంటోలు అందజేశారు. మక్తల్ అమరచింతలో చేనేత కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. చేనేత కార్మికుల ర్యాలీని మక్తల్ ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చేనేత కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అమరచింతలో చేనేత కార్మికులు జాతీయ చేనేత దినోత్సవాన్ని చేనేత సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్స్ చేనేత కార్మికులను శాలువా పూల లమాలతో ఘనంగా సన్మానించారు.

## ఏమ్మార్వో కు శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులు



చొప్పదండి, **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** చొప్పదండి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన పి.నవీన్ కుమార్ ని మంగళవారం రోజున యువజన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కనమల రాజశేఖర్, మండల ప్రధానకార్యదర్శి తోడేటి విద్యాసాగర్,వడ్లురి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో ముగిసిన తల్లిపాల వారోత్సవాలు



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని హెల్త్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్ నర్మద అన్నారు. అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని రెండవ అంగన్వాడి సెంటర్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ నర్మదా హాజరై మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటకి తల్లి ముర్రుపాలు తాగించాలని గర్భిణీలకు సూచించారు. చంటి బిడ్డకు ఆరు నెలల వయసు వచ్చేవరకు తల్లిపాలే తాగించాలని సూచించారు. పాలలో ఎన్నో పోషక పదార్థాలు ఉన్నాయని ఇది చంటి పిల్లల తల్లులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేణుకాలత వే వెంకటేశ్వరమ్మ రాధిక వజ్రమ్మ శశికళ బాలేశ్వరమ్మ వజ్రమ్మ శశికళ కమలమ్మ

# డ్రైనేజీ లో మట్టి తొలగించండి

- డ్రైనేజీ వుంది పూర్తిగా మట్టి లో కూరుకుపోయింది




వి.ఆర్.పురం , ఆగస్టు 07 జనం రిపోర్టర్ : అద్వనగా డ్రైనేజీ వ్యవస్థ తయారైందిమండలపరిధిలోని రేఖల్లి పంచాయితీ పరిధిలోని ఎస్సి కాలనీ లో లక్షలు వెచ్చించి డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేశారు. కొంత కాలం బాగానే పనిచేసినా పూడిక తీయడం నిర్లక్ష్యం వలన ఆ డ్రైన్ క్రమంగా మట్టిలో పుడుకుపోయింది దీంతో అటుగా వచ్చే వరద ప్రక్కనే ఉన్న ఇంటిలో కి చేరుతుందని వారు వాపోతున్నారు.2022 వరదల కారణంగా మట్టిలో కలిసిపోయే కనిపించకుండా పోయిందని వెంటనే మట్టి తొలగించాని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఇదే విషయం పై గత నెల రోజుల క్రితం మండల అభివృద్ధి అధికారికి వారికి వినతి పత్రం అందజేశమని అయిన ఇప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని వాపోతున్నారు. సంభందిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని మట్టి తొనగించి డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపరచాలని వేసుకుంటున్నారు.

## అన్ని రంగాల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలి మొగిలి సునీతరావు




కరీంనగర్, ఆగస్టు 07 జనం రిపోర్టర్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న,ఎదగాలన్న మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు పేర్కొన్నారు.బుధవారం రోజున హైదరాబాద్ గాంధీ భవన్ లో మహిళా న్యాయ ఉద్యమం ద్వార రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు అధ్వర్యంలో 33% మహిళా రిజర్వేషన్ బిల్లు తక్షణమే అన్ని రంగాలలో అములు చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ,జగిత్యాల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, రాష్ట్ర మహిళా కార్యదర్శి తాటిపర్తి శోభా రాణి తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపట్నం నూతన తాసిల్దారుగా షాకీర్ పాషా బుధవారం బాధ్యతలు చేపట్టారు.



ఆగస్టు 07 జనం రిపోర్టర్ : ఈయన ప్రకాశం జిల్లా నుండి నిజాంపట్నం కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలం దిస్తానన్నారు. మరియు నూతనంగా తాసిల్దారుగా బాధ్యతలు తీసుకున్న షకీర్ పాషా టిడిపి నిజాంపట్నం సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. తీర ప్రాంతమైన నిజాంపట్నం మండల ప్రజలకు మీ సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా దుశ్యాలవాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి నాయకులు నాయుడు నరసింహారావు, ఖాదర్ బాబు, యేమినేని రమేష్, ఇమ్రాన్ ఖాన్, బిక్షాలు, నరసింహారావు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రత్యక్ష దైవానికి పూలమాలలు వేసిన నూతన వరుడు..





పొన్నూరు ఆగస్టు 07 జనం రిపోర్టర్ : తాను నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి అంబేద్కర్ తన ప్రత్యక్ష దైవం అని భావించిన నవ వరుడు పెండ్లి చేసుకోవడానికి వెళుతూ పొన్నూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తన జై భీమ్ నినాదాన్ని నిరూపించి పలువురికి ఆదర్శమయ్యాడు. ఈ సందర్భంగా వరుడి ని పట్టణంలో పలువురు అభినందనలతో ముంచెత్తారు. పొన్నూరు పట్టణం పాత పొన్నూరు కు చెందిన బోరుగడ్డ వాసు బుధవారం వివాహ కార్యక్రమాన్ని స్థానిక సజ్జా ఫంక్షన్ హాల్లో నిర్ణయించారు. కళ్యాణ గడువుకు అరగంట ముందు తాను వెళుతూ అంబేద్కర్ సెంటర్లో ఉన్న ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలో ప్రముఖులతో పాటు జై భీమ్ కమిటీ సభ్యులు నూతన వరుడు వాసును అభినందనలతో ముంచెత్తి జై భీమ్, జై భీమ్ అంటూ నినాదాలు చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ వారసుడిగా తాను పుట్టటం పూర్వజన్మ సుకృతం అని బోరుగడ్డ వాసు తెలిపారు.

## గ్రామ సభలో ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందేలా చూడాలీ...

ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించిన- గోలివాడ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు లింగమూర్తి...



రామగుండం ఆగస్టు 07 జనం రిపోర్టర్ : అంతర్గాం మండల కేంద్రంలోని గోలివాడ గ్రామానికి చెందిన గోలివాడ మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు లింగమూర్తి ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గోలివాడ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు లింగమూర్తి మాట్లాడుతూ. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని, జాగలేని నిరుపేదలకు ఇవ్వాలని ఉద్దేశంతో పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దీనిలో భాగంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, మండలంలోని గ్రామ ప్రజల వద్దకు వెళ్లి ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేయమని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు గ్రామసభ ఏర్పాటు చేసి అర్హులైన వారిని ఎంపిక చేయడం జరిగింది. కానీ గతంలో ఎంపిక చేసిన అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటివరకు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వలేదని, ఇప్పటి ప్రభుత్వం అయినా దయతలిచి అంతర్గాం మండలంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక చేసి అర్హులైన వారికి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించే విధంగా అందేలా చూడాలని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ ను కలిసి, వారి సమస్యను వినతి పత్రం ద్వారా అందించడం జరిగిందని, గోలివాడ మాజీ ఎంపిటిసి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు లింగమూర్తి తెలిపారు. దీనిలో భాగంగానే స్పందించిన ఎమ్మెల్యే రాజు ఠాగూర్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫోన్ చేసి వారి సమస్యను తెలుపుతూ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరగా, తక్షణమే స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంకా పూర్తి కాలేదని వెంటనే పూర్తి చేయించి, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింద అని రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ తెలిపారు.



# నేతన్నలే చేనేత ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్లు

-ప్రజావాణి కార్యక్రమంలో చేనేత స్టాల్ ను ఏర్పాటుకు అవకాశం కల్పిస్తా

-ఓలంపింగ్ వరకు చేరిన మన చేనేత వస్త్రాలు

-2021-22 సంవత్సరానికి గాను 16.49 లక్షల పావల వడ్డీ చెక్కు పంపిణీ

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 07 జనం రిపోర్టర్ : నేత కార్మికుల కష్టంతో వెలువడే ఉత్పులను ప్రచారం చేయడానికి మనకన్నా పెద్ద బ్రాండ్ అంబాసిడర్లు ఉండరు కాబట్టి చేనేత వస్త్రాల ప్రచారానికి చేనేత కార్మికులే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ....చేనేత కార్మికుల కష్టంతో వెలువడే ప్రతి ఉత్పాదనకు వారే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని, ఆ దిశగా వారిద్వారా ఉత్పత్తి కాబడే వస్త్రాలను వారే దరిస్తూ వాటి ద్వారా సమకూరే సౌకర్యాలను గురించి వారే ప్రచారం చేయాలని తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో చేనేత స్టాల్ ను ఏర్పాటుకు నేత కార్మికులు సుముకంగా ఉన్నట్లయితే స్టాల్ ఏర్పాటుకు అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు.నేత కార్మికుల ద్వారా ఉత్పత్తి కాగా మిగిలిన వాటితో చిన్న చిన్న బ్యాడ్జీల వంటి వాటిని కూడా ఉత్పత్తి చేసి వాటిని రాష్ట్ర మరియు జాతీయ ఫార్మేషన్ డే కార్యక్రమంలో వినియోగించేలా నేత కార్మికులు కృషి చేయాలని తెలిపారు. నేత కార్మికులు ఉత్పత్తి చేసే వాటికి ప్రభుత్వం పర్చేస్ ఆర్డర్ ఇస్తుందనే దిశగా ఎదురుచూడకుండా ప్రస్తుత మార్కెట్ కు అనుగునంగా ఉత్పత్తులు చేస్తూ అభివృద్ధి దిశగా పయనించాలని సూచించారు.సంక్షేమ పథకం క్రింద ఉండే వసతి గృహాలకు అవసరమయ్యే దరి, బెడ్ షీట్ లు, కర్టన్ లు, డోర్ మ్యాట్ మొదలగు వాటిని కొనుగోలు చేయడానికి పర్చేసింగ్ కమిటీ సభ్యులుగా స్థానికంగా మనమే ఉంటాం కాబట్టి సాధ్యమైనంత వరకు సొసైటీల ద్వారా చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందని, చేనేత ఉత్పాదనలకు మరింత డిమాండ్ పెరిగే కొత్త రంగులు వాడి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఓలంపిక్ వరకు మన చేనేత రంగం ద్వారా ఉత్పత్తి చేయబడే వస్తువులు వెలుతున్నాయని తెలిపారు.

### అంతరించి పోతున్న కళగా మారుతున్న చేనేత వృత్తి మారుతున్న

డిసిసి చైర్మన్ కోడూరు రవీందర్ మాట్లాడుతూ...అంతరించి పోతున్న కళగా చేనేత వృత్తి మారుతుందని,వ్యవసాయం తర్వాత అంత ప్రాచుర్యం పొందిన చేనేతరంగంపై యువకులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. మగ్గాలు నడవడవకుండా పోవడానికి ముందే తగిన చర్యలపై పునరాలోచించాలని అన్నారు. సుమారు వంద కోట్ల టర్నోవర్ ఉందని, మరింత దృష్టి సారించి నట్లయితే ఇంకా అభివృద్ధి చెందవచ్చనని తెలిపారు. పద్మశాలిలతో పాటు ఇతర కులాల వారు మొగ్గుచూపుతున్న చేనేత వృత్తికి పునరుజ్జీవం పొసే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని, పంట ఋణాన్ని ఏ విధంగా రైతులకు అందించడం జరుగుతుందో అదే విధంగా చేనేత కార్మికులకు అందేలా సహకారం అందిస్తానని తెలిపారు. యువత చేనేత రంగంపై దృష్టి సారించాలని, వ్యాపార కార్యక్రమాలను నిర్వహించుకొనుటకు, నిర్వహణ మూలధనం కింద క్యాష్-క్రెడిట్ ల సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు.నగర మేయర్ వై. సునీల్ రావు మాట్లాడుతూ, భారతదేశంలో చేనేత కు ప్రత్యేక స్థానం ఉందని, చేనేత కార్మికుల అభివృద్ధి భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యల దిశగా కృషి చేయాలని, తెలంగాణ ఆవిర్భావం తర్వాత చేనేత రంగాన్ని మరింత ప్రోత్సహించే కార్యక్రమాలు వచ్చాయని, అదే విధంగా పోటీ ప్రపంచంతో పోటీ పడేలా నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని తెలిపారు.కార్యక్రమంలో చివరగా వ్యాసరచన, డ్రాయింగ్ వంటి పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి, చేనేత కార్మికులను సత్కరించారు.అనంతరం పావలా వడ్డీ పథకం 2021-22 సంవత్సరానికి గాను 20 సంఘాల కు రూపాయలు 16 లక్షల 19 వేల 011 ల చెక్కును అందజేసి చేనేత స్టాళ్లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఏడి హ్యాండ్ లూమ్ చరణ్, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ సువార్తా, సంక్షేమ అధికారి సరస్వతి, బిసి వెల్ఫేర్ అధికారి అనీల్,ప్రజాప్రతినిధులు వారితో పాటుగా చొప్పదండి మున్సిపల్ వైస్ చెర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి,నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య, వొళ్ళాల కృష్ణహరి, దుసా కైలాసపతి మరియు అధికారులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ల అవసరం నేడు అత్యంత అవసరం..

ప్రపంచ శాంతి కి భగ్నం కలిగించే కుట్ర సామ్రాజ్య వాదం చేస్తుంది, ప్రపంచ శాంతిని కోరే వారు కమ్యూనిస్టు లే,

యంసిపిఐ(యు) హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్,




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం,ఆగస్టు 07 జనం రిపోర్టర్ : జాతీయం గా, అంతర్జాతీయంగా నేడున్న పరిస్థితుల్లో కమ్యూనిస్టు ల అవసరం ఈ సమాజానికి ఎంతో ఉందని, కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతం వలన సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్, పిలుపు నిచ్చారు.బూర్జువా భూస్వామ్య, కార్పోరేట్ సంపన్న నియంతృత్వ శక్తుల పాలన ఇన్ని సంవత్సరాలు చూసిన ప్రజలు ఇప్పటికైనా కమ్యూనిస్టు పాలన కోసం కలిసి రావాలని లేకుంటే తమ వ్యాపార ప్రయోజనాల కోసం అటు సామ్రాజ్యవాదులు ఇటు భూస్వామ్య పెట్టుబడి దారీ, కార్పోరేట్ శక్తులు సమాజాన్ని పీల్చి పిప్పి చేస్తారని అందుకే అంతర్జాతీయ మానవతా దృక్పథంతో పని చేస్తున్న కమ్యూనిస్టు పార్టీలను బలోపేతం చేయడానికి రాజ్యాధికారం లోకి తీసుకురావడానికి నేడు విద్యార్థి,యువత ముందుకు వచ్చినప్పుడు మాత్రమే ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తారని ఈ యుద్దోన్మాద వాతావరణం లేకుండా పోతుంది అని పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్దోన్మాద దుర్మార్గానికి వ్యతిరేకంగా శాంతి కాముకులు ముందుకు రావాలని అందు కోసం యంసిపిఐ(యు) చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది అని ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఐక్య ఉద్యమాలకు. సమాయత్తం కావాలి. యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు. తేది:- 7-8-2024 రోజున యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ పల్లె మురళి , అధ్యక్షతన స్టాలిన్ నగర్ లో జరిగింది. తొలుత వాయనాడ్ కేరళలో కొండ చరియలు విరిగి పడి ఇప్పటికే సుమారు 360 మంది పైగా మరణించారు.వందలాది మంది క్షతగాత్రులు కావటం జరిగింది. ఇంకా ఇతర ప్రకృతి వికృతుల లో మరణించిన వారికి సమావేశం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించనైనది. ఈ సమావేశానికి విచ్చేసిన యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి , మాట్లాడుతూ రాష్ట్రంలో అసలైన ప్రజా సమస్యలు అనేకం ఉండగా ప్రభుత్వం లు మారినప్పుడల్లా గత ప్రభుత్వాల గురించి ఏకరువు పెట్టి ఈ ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం చూపకుండా దాటవేత దోరణి తో వ్యవహారించటం శోచనీయం అని ఇప్పటికీ విద్య, వైద్యం, ఆహారం, గుడ్డ, గూడు,నీడ లాంటి మౌళిక సమస్యలపై చిత్తశుద్ధి కనిపించటం లేదు అని అభివృద్ధి అనేది ఒకే చోట జరగటం వలన రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర మనుగడ కు ప్రమాదం ఏర్పడుతుంది అని, అభివృద్ధి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో జరుగాలని పలితంగా ఉపాధి, ఉద్యోగ పలాలు అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ సమానంగా అందె విదంగా ఎన్నికైన ప్రభుత్వం మనుగడ సాగిస్తాయని లేకుంటే ప్రజలు తిరస్కరించి ఇంటికి పంపిస్తారు అని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్య ప్రజా పోరాటాలే ఏకైక మార్గం అని పిలుపునిచ్చారు.

### సమావేశం నిర్ణయాలు:-

ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని. ఆగష్టు 10 వ తేదీన మియాపూర్ యం.ఎ.నగర్ లో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ భూములు పరిరక్షణకై బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో భూ సదస్సు జరుపాలని నిర్ణయం చేయనైనది.గస్టు 17,18 తేదీలలో పంజాబ్ చండీఘర్ జరుగుతున్న ఏఐఎఫ్ డీవై,ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని. ఎఐఎఫ్ డీవై గ్రేటర్ హైదరాబాద్ ప్లినం, ప్రజాసంఘాల నిర్మాణం చేయాలని నిర్ణయం.రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీలను అమలు చేయాలని పలు ఆందోళనలు చేయాలని నిర్ణయాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదం శెట్టి రమేశ్,సహాయ కార్యదర్శి తుడం అనిల్ కుమార్,వర్గ సభ్యులు కుంభం సుకన్య,వి. తుకారాం నాయక్,తాండ్ర కళవతి, ఇ.దశరథ్ నాయక్,పి. భాగ్యమ్మ,కమిటీ సభులు ఎ.పుష్ప,బి.యాదగిరి,కర్ర దానయ్య,డి.రంగస్వామి,బి.విమల, యన్.గణేష్ తదితరులు పాల్గొన్నారు..

## సీనియర్ జర్నలిస్టు, వార్త రిపోర్టర్ మదునయ్య గారి మృతికి సంతాపం వ్యక్తం చేసిన సిపిఐ, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు....





రామగుండం ఆగస్టు 07 జనం రిపోర్టర్ : గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, వార్త రిపోర్టర్ మదునయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసిన సిపిఐ, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు, అతని పార్థీవ దేహం పై పూల మాలలు వేసి నివాళులు అర్పించిన, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకు కందుకూరి రాజారత్నం, మద్దెల దినెష్, ఏఐటియుసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఏం.ఏ గౌస్ ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.కాగా మదునయ్య మృతి పై ఆయన సోషల్ మీడియాలో పెట్టిన సూసైడ్ పై ప్రభుత్వం, స్థానిక పోలీస్ అధికారులు స్పందించి, విచారణ జరిపి కారకులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అలాగే గోదావరిఖని లో ఈరోజు ముద్ర రిపోర్టర్ సిరిమల్ల మదు తండ్రి భూమయ్య ఇటీవలే మరణించిన విషయం తెలిసి వారి ఇంటికి వెళ్ళి భూమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో సిపిఐ, ఏఐటియుసి, డిహేచ్పీఎస్ ప్రజా సంఘాల నాయకులు కందుకూరి రాజారత్నం, మద్దెల దినెష్, ఎం.ఎ.గౌస్, తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## దళిత మహిళా పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డీటేక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి....

-విచారణ పేరుతో వివస్త్రను చేసిన పోలీసుల ఉద్యోగాలు శాశ్వతంగా తొలగించాలి.....

-దళిత మహిళకు 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి.

-డి హెచ్ పి ఎస్ నాయకుల డిమాండ్...




రామగుండం ఆగస్టు 07 జనం రిపోర్టర్ : దొంగతనం చేసిందని నెపంతో దళిత మహిళా సునీత పై షాద్ నగర్ డీటేక్టివ్ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి మరో నలుగురు పోలీసులు రాత్రి సమయంలో పోలీస్ స్టేషన్ పిలిపించి థర్డ్ డిగ్రీ ప్రయోగించి, సభ్య సమాజం తలదించుకునేలా నానారకాలుగా చిత్రహింసలకు గురిచేసిన పోలీసులను తక్షణ మే పోలీసుల ఉద్యోగాలు తొలగించాలని, డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజారత్నం, రాష్ట్ర నాయకులు మద్దెల దినేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ. దళిత మహిళ సునీత ఇంటి పక్కన గల నాగేందర్ అనే వ్యక్తి ఇంట్లో బంగారం దొంగిలించిందనే నెపంతో రాత్రి 8 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ పట్టుకొచ్చి పిలిపించి ,పురుష పోలీసులు చీర విప్పి నెక్కర్ తొడిగి మరీ కర్రలతో కొట్టారని చెప్పారు. షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డితో పాటు నలుగురు పోలీసులు దొంగతనం పేరు మీద తన భర్త భీమయ్యను మొదట్లో కొట్టి వదిలేసి ,తన చిన్న కుమారుడు మైనర్ బాలుడు తొమ్మిదో తరగతి చదువుతున్న జగదీష్ ను సైతం కర్రలతో కొట్టారని చెప్పారు. ఒకే కుటుంబంలో భర్త భార్య కుమారుడు ముగ్గురిని వదలకుండా చితక బాధారు. బాధిత దళిత మహిళా నేరం ఒప్పుకోవాలంటూ కన్నతల్లి ముందే కుమారుడు జగదీష్ ను చిత్రహింసలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు నిర్దాక్షిణ్యంగా ఓ దళిత మహిళను, మగ పోలీసులు చిత్రహింసలకు గురి చేయడం బాధాకరం అన్నారు. మహిళా కుమారుడు 13 ఏళ్ల జగదీష్ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు తల్లి కొడుకులను అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన శైలిలో ఇంటరాగేషన్ చేశారు. డిఐ రాంరెడ్డి సునీతను చిత్రహింసలకు గురి చేసినట్టు బాధితురాలు పేర్కొందని, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిఐ రామ్ రెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ కాకుండా, తక్షణమే డిస్మిస్ చేయాలని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని,బాధిత దళిత మహిళకు అత్యాధునిక కార్పొరేట్ వైద్యం అందించాలన్నారు .ఆ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం అందించి, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానవహక్కుల, మహిళ కమిషన్ స్పందించి పోలీస్ ల పై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని డి హెచ్ పి ఎస్ నాయకుల గంగరాపు ప్రసాద్, గౌస్,రమేష్ లు అన్నారు.

## సింగరేణి లో లాభాల వాటా ప్రకటించడంలో జాప్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం....

### బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు ఈసంపల్లి రాజేందర్....



రామగుండం ఆగస్టు 07 జనం రిపోర్టర్ : సింగరేణి లో లాభాల వాటా ప్రకటించడంలో జాప్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం. లాభాల వాటన్ని వెంటనే ప్రకటించాలని గోదా వారిలోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసంపల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. ఎనిమిదో కాలనీ లోని ఓసిపి త్రీ, వకీల్ పల్లె గనిలో వార్షిక సంవత్సరంలో వచ్చిన లాభాలను వెంటనే చెల్లించాలని,అలాగే 190 మాస్టార్లు నింపిన ప్రతి ఒక్క బదిలీ వర్కర్ కార్మికునికి జనరల్ గా ప్రమోషన్ ఇవ్వాలని, రక్షణ పేరిట తీసుకువచ్చిన రెడ్ ఎల్లో కార్డు వెంటనే రద్దు చేయాలని, ప్రతి ఒక్క కార్మికునికి , కార్మిక కుటుంబాలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ, మేమొరాండం ఇవ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో చింతల శేఖర్ ,సంభోజి రాజేంద్రప్రసాద్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## చల్లవారిగూడెం ఆర్ ఆర్ కాలనిలో డాక్టర్ మిరియాల పుల్లారావు అధ్యక్షతన నూతన పాఠశాల ప్రారంభం..



వేలేరుపాడు ఆగస్టు 07 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా విలే ఏర్పాటు మండలం ఆర్ అండ్ ఆర్ నిర్వాసితుల కాలనీలో నూతన పాఠశాలను ప్రారంభించారు రెండేళ్లుగా ఎదురుచూస్తున్న చల్లవారిగూడెం ఆర్ ఆర్ కాలనీ విద్యార్థులకు ఎట్టకేలకు విద్యాశాఖ అధికారుల చొరవతో బుధవారం నాడు గ్రామస్థుల సమక్షంలో పాఠశాల ప్రారంభం జరిగినది. ఈ కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం, వేలేరుపాడుఏం ఇ ఓ లు రాముడు,శ్రీనివాస్,రాములు హాజరయ్యి విద్యార్థుల చదువులు కొరకు గ్రామస్తులు చేసిన ప్రయత్నాలు ఈరోజుతో ఫలించడం చాలా సంతోషంగా ఉందని దీనికి సహరించిన గ్రామస్తులకు అభినందనలు తెలిపారు.అదేవిధంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఆర్%డ% ఆర్ కాలనిలో స్కూల్ లేక పిల్లలు చాలా ఇబ్బంది పడ్డారు.మాకు స్కులు ఓపెన్ చేయడం దీనికి సహరించినా పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం



విద్యాశాఖ అధికారులను గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిరియాల పుల్లారావు(ఆర్ ఏం పీ),స్కుల్ చైర్మన్ సత్యనారాయణ వేలేరుపాడు జనసేన మండల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ, జనసేన ప్రధాన కార్యదర్శులు మెచినేని సంజయ్,సుధాకర్,క్రాంతి కుమార్,మోహన్, భాను,మచర్ల హరిబాబు,రామకృష్ణ ఉపాధ్యాయులు వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివాడు-ఒకే సారి మూడు కొలువులు సాధించాడు



కరీంనగర్, ఆగస్టు 07 జనం రిపోర్టర్ : ఒకే సారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన తన సత్తా చాటుకుని తన తోటి స్నేహితులకి,పోటీ పరీక్షలకి సంసిద్ధమయ్యే యువకులకు ఆదర్శప్రాయంగా నిలిచాడు ఓ యువకుడు.పెద్దపల్లి జిల్లా జులపల్లి మండలం అబ్బాపుర్ గ్రామానికి చెందిన తొంటి స్వామి ఏఈఈ స్టేట్ 169 ర్యాంక్,టౌన్ ప్లానింగ్ ఓవర్సీర్ 135 ర్యాంక్,గ్రూప్ -4(518) ఉద్యోగాలను సాధించి ఆదర్శంగా నిలిచారు.ఆయన మాట్లాడుతు....తల్లిదండ్రులు తోంటి రవి,లక్ష్మి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ నన్ను చదివించారాని, వారి కష్టాన్ని చూస్తూ పెరిగిన తను పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించానని అన్నారు. అంతేకాకుండా త్వరలో రాబోయే ఏ ఈ రిజల్ట్స్ లో కూడా తనకంటూ స్థానం ఉంటుందని ఆశభావం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరు పట్టుదలతో చదివి మన కురుమలకు ఆదర్శంగా నిలవాలని,మన కురుమలు ఎక్కడున్నా వారికి ప్రోత్సాహన్ని అందించాలని సూచించారు.కార్యక్రమం లో తోటి మిత్రులు గుంటి రమేష్,ఏముండ్ల రవి,పెద్ది శ్రీనివాస్,పెద్ది శ్రీధర్,అజయ్ తదితరులు శాలువాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు.

## అమరచింత మండలలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్



అమరచింత వనపర్తి జిల్లా ఆగస్టు 07 జనం రిపోర్టర్ : అమరచింత మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం అమరచింత మండల కేంద్రంలోని జి.ఎస్ భవన్ లో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వారు ముఖ్యతిథిగా హాజరై కిరణ్ మాట్లాడుతూపాఠ్యపుస్తలకాల్లో రాజ్యాంగ ప్రవేశికను తొలగించాలనే నిర్ణయాన్ని ఎన్.సి.ఈ.ఆర్.టి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.3,6 తరగతుల పాఠ్యపుస్తకాల పై ఉన్న రాజ్యాంగ ప్రావేశికను తొలగించాలని ఎన్.సి.ఈ.ఆర్.టి తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ ప్రవేశిక మన దేశాన్ని సర్వసత్తాక, సోషలిస్ట్,లౌకిక,ప్రజాస్వామ్య, రిపబ్లిక్ గా ప్రకటించింది. దేశంలో నివసిస్తున్న పౌరులందరికీ న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం లభించేలా చూడడమే దీని లక్ష్యం. దేశ ఐక్యత సమగ్రతను కాపాడాలని ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించాలని రాజ్యాంగ ప్రవేశ కోరుతుంది. ఎంతో ప్రాధాన్య కలిగిన ఈ ప్రవేశిక ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల నుండి కనుమరుగై పోయింది. ఈ సంవత్సరం ఎన్సీఈఆర్టీ జారీ చేసిన 3,6 తరగతులు చెందిన అనేక పాఠ్యపుస్తకాలలో ప్రవేశిక కనిపించడం లేదు ప్రధాన సబ్జెక్టులో భావిస్తున్న లాంగ్వేజెస్ పర్యావరణ అధ్యయనాలు వంటి కొన్ని పాఠ్య పుస్తకాలు నుండి ప్రవేశికను తొలగించారు. ఎన్సీఈఆర్టీ 2005-06,2006-07 అన్ని మధ్య తరగతులకు చెందిన పాఠ్యపుస్తకాలను ప్రచురించింది. ఎన్.డి.ఏ ప్రభుత్వం 2020లో నూతన విద్యా విధానం తీసుకురావడంతో ప్రస్తుతం ఎన్సీఈఆర్టీ ఈ పుస్తకాలను సవరిస్తోంది. ఈ సంవత్సరం 3,6 తరగతుల కోసం నూతన పాఠ్యపుస్తకాలు విడుదల చేసింది. వీటి రూపకల్పనలో జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్ వర్క్ ను కూడా దృష్టిలో పెట్టుకుంది. మూడవ తరగతి విషయానికొస్తే హిందీ ఇంగ్లీష్ గణితం ఈవీఎస్ స్థానంలో తీసుకొచ్చిన వరల్డ్ అరౌండ్ వాచ్ పుస్తకాలలో దేనిలోనూ ప్రవేశికను ముద్రించలేదు. ఆరవ తరగతి పర్యావరణ అధ్యయనాలపై గతంలో మూడు పుస్తకాలు ఉండేవి వాటి స్థానంలో ఇప్పుడు ఒక్క పుస్తకాన్ని ముద్రించారు. దీనిలో కూడా ప్రవేశిక లేదు. కావున రాజ్యాంగానికి మౌలిక రూపమైన రాజ్యాంగ ప్రవేశికను పాఠ్యపుస్తకాలు నుండి తొలగించడాన్ని ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవ,ఎం.ఆది, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్,సహాయ కార్యదర్శి రమేష్,జిల్లా కమిటీ సభ్యులు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పాలు అమృతం



నార్పల ఆగస్టు 07 జనం రిపోర్టర్ : మండలం పరిధిలోని బి. పప్పూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 1 లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వ హించారు. తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో గర్భవతులు, బాలింతల సమావేశం ఏర్పాటు చేసి ముర్రు పాలు, తల్లి పాల ప్రాధాన్యతను తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మధుమాలిని, అంగన్వాడీ కార్యకర్త తిరుపాలమ్మ, అంగన్వాడీ హెల్పర్ రామాంజినమ్మ, ఆశ వర్కర్ రామ సుబ్బమ్మ, ఏఎన్ఎం అంజలి, గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## సబ్సిడి పై విత్తనాలు పంపిణీ.



మొగల్తూరు,ఆగస్టు 07 జనం రిపోర్టర్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా నారుమళ్ళు దెబ్బతిన్న రైతులకు సబ్సిడిపై విత్తనాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మండలంలోని మొగల్తూరు, రామన్నపాలెం, శేరేపాలెం గ్రామాలకు చెందిన సుమారు 312 మంది రైతులకు 115 క్వింటాళ్ళ విత్తనాలను బుధవారం పంపిణీ చేశారు. రామన్నపాలెంలోని రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1153 రకం విత్తనాలను 80 శాతం సబ్సిడిపై విత్తనాలను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బం దెల ఏలిషా, ఉప సర్పంచ్ మేకల పరుశరామ్, మండల వ్యవసాయాధికారి రహీమ్, జనసేన మండల అధ్యక్షుడు కొల్లాటి గోపి, లక్కు బాలాజీ, దాసరి కృష్ణాజీ, వాటాల కృష్ణమూర్తి, కొప్పాడి నాగరాజు, వాటాల దుర్గరాజు, నల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం



నార్పల ఆగస్టు 07 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని చింతవనం కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ భారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలను గర్భవతులకు, బాలింతలకు తెలియజేశారు. ఐసిడిఎస్ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది సూచనలను గర్భవతులు, బాలింతలు పాటించాలని తెలిపారు. తల్లి పాల మీదనే బిడ్డ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునాలిని, ప్రాజెక్టు కోఆర్డినేటర్ లావణ్య, అంగన్వాడీ కార్యకర్తలు విమల, లక్ష్మి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## అర్హులైన నేతన్నలకు చేనేత బంధు మంజూరు చేయాలి



రామడుగు, ఆగస్టు 07 జనం రిపోర్టర్ : ప్రతి ఒక్క చేనేత కుటుంబానికి చేనేత బంధు పథకం వర్తింపజేయాలని జిల్లా పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక కమలాకర్ అన్నారు.జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని రామడుగు మండలంలోని మోతె గ్రామంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక కమలాకర్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని మోతె గ్రామానికి చెందిన గోనే అంబదాసు, కోలిపాక రమేష్, బోగ సత్యనారాయణ, గౌనే సిద్దయ్య, సత్య నారాయణ, కళ్యాడపు రాయమల్లు బోగ రవీందర్ అనే ఏడుగురు చేనేత కార్మికులను సన్మానించడం జరిగింది.సందర్భంగా కొలిపాక కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం చేనేత బందు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మర మొగ్గలపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సబ్సిడీలు ఇచ్చి చేనేతను ప్రోత్సహించాలని అన్నారు, రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న పద్మశాలీలను ఆర్థికంగా రాజకీయంగా ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, పద్మశాలి సంఘం నాయకులు మెరుగు శంకరయ్య, అలువాల శంకర్,కొలిపాక ప్రవీణ్ కుమార్, పంతగాని శ్రీధర్ , కొలిపాక అజయ్, కే.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలే ముద్దు... డబ్బా పాలు వద్దు



నార్పల ఆగస్టు 07 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని మసీదు కట్ట కాలనీ అంగన్వాడీ కేంద్రం 2లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సునాలిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యత గురించి తెలియజేశారు. తల్లి బిడ్డ పుట్టిన గంట లోపే పాలు త్రాగించాలని తెలిపారు. ముర్రు పాలు తాగించడం వల్ల బిడ్డల్లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. గర్భవతులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల్లో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వెంకటలక్ష్మి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## తల్లి పేరుతో చెట్టు పెడదాం - దేశ మనుగడకు పాటుపడుదాం

### బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ



చొప్పదండి,ఆగస్టు 07 జనం రిపోర్టర్ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా “తల్లి పేరుతో చెట్టు” అనే కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా చొప్పదండి పట్టణంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ వారి తల్లితో కలిసి చెట్లు నాటడం జరిగింది. దేశం సురక్షితంగా ఉండాలంటే, మానవాళికి చెట్ల అవసరమని, ప్రభుత్వాలు పెట్టిన చెట్లను కాపాడలేకపోవడం వలన, ప్రతి కార్యకర్త తల్లి పేరుతో చెట్టు పెట్టి వాటిని “తల్లిలా” కాపాడాలని ఆలోచనతో, ప్రధానమంత్రి ఈ మంచి విధానాన్ని కి నాంది పలకడం చాలా సంతోషమని, వారి ఆదేశాల మేరకు బుధళవారం రోజున చెట్టు నాటడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త తన తల్లితో ఒక చెట్టును నాటి దాన్ని సంరక్షిస్తూ దేశ మనుగడకు పాటుపడాలని ఆయన అన్నారు.

## ప్రతి రోజు కనీసం 120 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలి.....

### -ఎన్.సి.డి స్క్రీనింగ్ సజావుగా నిర్వహిస్తూ అవసరమైన వారికి చికిత్స అందజేయాలి...

### -ఆర్.బి.ఎస్.కే సేవలు , ఎన్.సి.డి సర్వే పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం ఆగస్టు 07 జనం రిపోర్టర్ : జిల్లాలో ఉన్న ఆర్.బి.ఎస్.కే వాహనాల ద్వారా ప్రతిరోజు కనీసం 120 మాది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్.బి.ఎస్.కే సేవలు , ఎన్.సి.డి సర్వే పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన పెద్దపల్లి జిల్లాలో మొత్తం10 ఆర్.బి.ఎస్.కే వాహనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి వాహనంలో వైద్యులు, ఫార్మసీస్ట్, ఏఎన్ఏం బృందంగా ఏర్పడి జిల్లాలోని వివిధ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శిస్తూ పిల్లల ఎదుగుదలను, వారి ఆరోగ్యానికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వాహనాలతో ప్రతి రోజు కనీసం 120 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, వివిధ రకాల చికిత్సలు అవసరం ఉన్న పిల్లలను ఆసుపత్రి రిఫర్ చేసి ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గుండె, కాలేయం సంబంధిత సమస్యలు ఉన్న పిల్లలకు హైదరాబాదులో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.సి.డి స్క్రీనింగ్ క్రింద మన జిల్లాలో 30కి పైగా వయసు గల జనాభాను స్క్రీనింగ్ పక్కాగా చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏఎన్ఏం ఆధ్వర్యంలో ఎన్.సి.డి స్క్రీనింగ్ సజావుగా నిర్వహించి బీపి, షుగర్ గుర్తించిన రోగులకు వైద్యాధికారి సూచనల మేరకు అవసరమైన చికిత్స చేయాలని, బీపి, షుగర్ లెవెల్స్ సాధారణంగా ఉండేందుకు వాడాల్సిన మందులను పంపిణీ చేసి వారిని రెగ్యులర్ గా ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఐసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా ,జగ్గంపేట, ఆగస్టు 07 జనం రిపోర్టర్ : స్థానిక గోకవరం రోడ్డులో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ పెద్దాపురం వారి ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ కాకినాడ జిల్లా నేతృత్వంలో ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం మన ప్రాంతంలో ఏర్పాటు చేసిన వారిని అభినందిస్తున్నానని కొన్ని అపోహల కారణంగా రైతులు ఈ తోటలు వేయడానికి ముందుకు వచ్చే వారు కాదని నేను మొట్టమొదటిగా 30 సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ 12 ఎకరాలు వేయడం జరిగిందని దీనిపై అధ్యయనం కోసం సింగపూర్ కూడా వెళ్లాలని అన్నారు. అప్పుడు నాకు తెలిసింది మన నేలలో తాడిచెట్టు, కొబ్బరి చెట్టు ఈత చెట్టు మాదిరిగానే ఆయిల్ ఫామ్ చెట్టు కూడా దిగుబడి బాగా ఇస్తుందని దీనికి నీరు ఆహారం సరిగ్గా అందించినట్టయితే మంచి దిగుబడి ఇస్తుందని ఇప్పుడు నియోజవర్గం 15వేల ఎకరాలు ఆయిల్ ఫామ్ తోటలు ఉన్నాయని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్ మల్లికార్జునరావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి వర ప్రసాద్, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎం ప్రకాష్, ఎస్వీఎస్ అప్పలరాజు, కో లచ్చయ్య దొర, జడ్పిటిసి బిందు మాధవి, మారిశెట్టి భద్రం, దాసరి తమన్న దొర, వీరం రెడ్డి కాశిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, జగ్గంపేట ,గండేపల్లి ఉద్యాన అధికారి లావణ్య, కిర్లంపూడి ఉద్యాన అధికారి శ్రీవల్లి అధిక సంఖ్యలో రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు పామాయిల్ అధికారులు పాల్గొన్నారు.

## పులుమామిడి ప్రాథమిక పాఠశాల ను విడచి.. బదిలీపై బయలుదేరుతున్న... నవీన... పంతులమ్మ



వికారాబాద్ జిల్లా ఆగస్టు 07 జనం రిపోర్టర్ : నవాబుపేట మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళుతున్న,ఉపాధ్యాయురాలు నవీన 14 సంవత్సరాల నుండి విద్యను బోధించి వందలాదిమంది విద్యార్థుల గుండెల్లో నిలిచిపోయిన ఉపాధ్యాయురాలు ఈరోజు మా పాఠశాల నుండి బదిలీపై వెళుతున్న పంతులమ్మ పోతుందంటే మాకెంతో బాధగా ఉందని విద్యార్థులు ఆవేదన చెందుతూ న్నారు . మా టీచర్ ఇంకా మా పాఠశాలలో ఉంటారని మేము అనుకుంటున్నా మాకు మా టీచర్ నవీన ఆటలు పాటలు , చదువులలో గొప్పవారీగా మండలంలోని మొత్తం మొదటి విద్యార్థులుగా గెలిపిస్తున్నారని విద్యార్థులు మరియు తల్లిదండ్రులుగ్రామస్తులు సమావేశాలలో తెలిపేవారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలకు గత 14 సంవత్సరాల నుండి మా గ్రామంలో ఉన్న అనేకమంది విద్యార్థులందరికీ వ్రాయడానికి రైటింగ్ లు, చదవడానికి, రకరకాలుగా బుక్కులు తెచ్చి



చదువులు నేర్పిన మా గొప్ప టీచర్ నవీన్ అమ్మ అని ఆయన అన్నారు. నవీన్ టీచర్ వెళ్లిన బదిలీపై ఉన్న స్థానానికి క్రొత్తగా వచ్చిన హెడ్మాస్టర్ వెంకటయ్య ,మరియు టీచర్ పూలమ్మ లు వీరు కూడా అంతకన్నా అనేక రకాలుగా విద్యార్థులకు విద్య, వినయం నమస్కారం, లను అంతకన్నా ఎక్కువ బోధించాలని నూతనంగా వచ్చినటువంటి ఉపాధ్యాయులను వేడుకుంటున్నామని విద్యార్థులకు చదువులు బోధించి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఉన్న లక్ష్యాన్ని నెరవేర్చి విధంగా విద్యను అందించాలని రిటైర్డ్ అయిన కళ్యాణ్ రామ్ అన్నారు. మండల విద్యా అధికారి గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ కావడం సహజమే కానీ పాఠశాలలో ఉన్నంతకాలం విద్యార్థులకు పూర్తిగా అర్థమయ్యే రీతిలో విద్యనుబోధించినప్పుడే ఉపాధ్యాయుల మీద ప్రేమ అభిమానాలు పెరుగుతాయి. వారికి అర్థంకాని ఎడల వారు తిరిగి ఉపాధ్యాయుల నుండి తెలుసుకోవాలని ఆలోచనలో ఉన్నప్పుడే వారు ఉపాధ్యాయులతో స న్నితంగా ఉంటారు. అప్పుడే విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారు. బదిలీపై వెళుతున్న నవీన్ టీచర్ కు, మరియు పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయు లకుసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చైర్మన్ షానాది బేగం, ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య



అతిథిగా హాజరైన నవాబుపేట మండల విద్య అధికారి గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గ్రామ మాజీ ఉప సర్పంచ్ కూరెళ్ళ సుధాకర్ గ్రామం పంచాయతీ కార్యదర్శి,భానుప్రసాద్ ఉపాధ్యాయులు గోపాల్, విజయ,కళ్యాణ్ రావు,అంగన్వాడీ టీచర్లు సంపత్ కుమారి, భవాని, పద్మ,రేణుక, సువర్ణ, ఆశ వర్కర్లు, లావణ్య, సత్యమ్మ ఇంద్ర వేణి,పంచాయతీ కారోబార్, పద్మజ, మల్లేశం, నర్సింలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్లో తెలుగు మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** స్థానిక గోకవరం రోడ్ లోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్ లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా తెలుగు మెటీరియల్ అందజేశారు. మరో మూడు రోజుల్లో మొత్తం మెటీరియల్ కోచింగ్ కి వచ్చే అభ్యర్థులందరికీ అందజేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ మా నియోజకవర్గంలోని టెట్, డీఎస్సీలో ఉచిత కోచింగ్ తీసుకుని నూటికి నూరు శాతం టీచర్స్ గా ఉద్యోగం సాధించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం తీసుకున్నానని ఈరోజుకి 512 మంది ఇక్కడ స్టూడెంట్స్ కోచింగ్ తీసుకుంటున్నారని వీరందరికీ ఉచిత భోజనం, మౌలిక వసతులు కల్పించడం జరిగిందని వీరందరూ టీచర్స్ గా ఉద్యోగాలు సాధించి జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విద్యార్థిలందరిని ఉద్దేశించి ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, బస్వా చిన్న బాబు, తోలేటి సూర్యనారాయణ, గద్దె మారుతి, మండపాక అప్పన్న దొర, సిహెచ్. యస్. వి. ప్రసాద్, ఉదయ భాస్కర్ చౌదరి, సురేష్, బాలాజీ, సిహెచ్ బొడ్డు దొర, అడపా తాతాజీ పాల్గొన్నారు.

## గండేపల్లి మండలంలోగ్రామ గ్రామాన అమ్మవార్లకు చీర సారే సమర్పించిన జ్యోతుల లక్ష్మీదేవి



కాకినాడ జిల్లా ,గండేపల్లి ,**ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** గండేపల్లి మండలంలోని పలు గ్రామాలలో గ్రామ దేవతలను దర్శించుకున్న జ్యోతుల లక్ష్మీదేవి, ముందుగా గండేపల్లి మండలం మురారి గ్రామం నుండి పలు ఆలయాలను దర్శించుకుని అమ్మ వార్లకు ధూప దీప నైవేద్యాలతో సారే చీర సమర్పించడం జరిగింది. మొదటిరోజు గండేపల్లి మండలంలోని మురారి, గండేపల్లి, మల్లేపల్లి, సుబ్బయ్యమ్మ పేట, కే గోపాలపురం, ఉప్పలపాడు గ్రామాల్లోని అమ్మవార్లను దర్శించుకుని చీర,సారే సమర్పించారు ఈ సందర్భంగా జ్యోతుల లక్ష్మి దేవి మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ అత్యధిక మెజార్టీలో విజయం సాధించిన సందర్భంగా గ్రామాలలో దేవతలకు సారే, చీర సమర్పించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఆలయాల కమిటీ సభ్యులు, స్థానిక టిడిపి నాయకులు, జనసేన నాయకులు లక్ష్మీదేవికి ఘనంగా స్వాగతం పలికి సాలువాలతో,పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, పరిమి బాబు, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, జాస్తి వసంత్, దోమ్మ శ్రీను, అవసరాల బాలసుబ్రమణ్యం, గద్దె అబ్బన్న, వెంపాటి రాజు ఎలమాటి కాశి, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, సుంకవిల్లి రమేష్, మాగంటి బాబి, వెంపాటి రాంబాబు, ఉండవల్లి గోపి, కంటిపూడి సత్యనారాయణ బొల్లిన వేణు కంటిపూడి బుల్లిదొర, వీరమల్ల సూరిబాబు, తణుకు వీర వెంకట సత్యనారాయణ తోట నాగేంద్ర బొండా శ్రీను బాబు, గొల్లవిల్లి అప్పలరాజు, గొల్లవిల్లి రాజు, కోనేటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రగ్స్ ను అరికట్టాలి



నిజామాబాద్ **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** నిజామాబాద్ జిల్లాలో డ్రగ్స్ మరియు ఇతర మార్గద్రవ్యాలను అరికట్టాలని విద్యార్థి యువజన సంఘం నాయకులు జన్నారపు రాజేశ్వర్, వనమాల సత్యం లు అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా డిసిపి కోటేశ్వరరావు గారికి విద్యార్థి, యువజన సంఘుల ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా లో పక్క రాష్ట్రాల నుండి డ్రగ్స్,గంజాయి మరియు ఇతర మరక ద్రవ్యాలు సరఫరా అవుతున్నాయని , జిల్లా లో విద్యార్థులు యువత డ్రగ్స్ కి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని , రైల్వే స్టేషన్ బస్టాండ్ అడ్డలుగా మార్చుకొని కోట్ల రూపాయలు వ్యాపారం జరుగుతుందని, హాస్టల్ విద్యార్థులు కూడా వాటికి బానిసైతున్న పరిస్థితి జిల్లాలో ఉందని, పండుగల నేపథ్యంలో విపరీతంగా డ్రగ్స్ సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నాయని, రాత్రి వేళల్లో పీకేటింగ్ పెంచాలని , జిల్లా సరిహద్దులలో తనిఖీలు విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. వై .ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు బండమీద నర్సయ్య, పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు నిఖిల్ , పి. వై.ఎల్ జిల్లా నాయకులు భాస్కర్ , మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల మరియు నర్సింగ్ ఆఫీసర్లకు ఘన సన్మానం



నిజామాబాద్ **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** జిజిహెచ్ నిజామాబాద్ నుండి సాధారణ బదిలీల మరియు పదోన్నతులపై వెళ్లిన వైద్యుల,కార్యాలయ ఉద్యోగుల మరియు నర్సింగ్ ఆఫీసర్లకు ఘన సన్మానం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డాక్టర్ నాగమోహన్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్, వైద్య కళాశాల గారు, అలుక కిషన్ టి వన్ జీవోస్ అధ్యక్షులు విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమ రాజ్ గారు మాట్లాడుతూ ఈ ఆసుపత్రి నుండి బదిలీపై పదోన్నతులపై వెళ్లిన ఉద్యోగుల సేవలు మరువలేనివని, వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని తెలుపుతూ, పదోన్నతి పొందిన వారికి అభినందనలు తెలుపుతూ, జి జి హెచ్ కు బదిలీపై వచ్చిన వారికి స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా జిజిహెచ్ నుండి బదిలీపై పదోన్నతి పై వెళ్లిన వైద్యులు, కార్యాలయ సిబ్బంది మరియు నర్సింగ్ ఆఫీసర్లను డాక్టర్ ప్రతిమరాజ్ సూపరింటెండెంట్ మరియు ఆసుపత్రి సిబ్బంది శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి, సన్మానించి వీడ్కోలు పలికారు. బదిలీపై మరియు పదోన్నతి పై వెళ్లిన ఉద్యోగులు మాట్లాడుతూ ఈ ఆసుపత్రితో ఉన్న అనుబంధం మరువలేనిదని, ఇక్కడ విధి నిర్వహణలో ఎన్నో అనుభవాలు నేర్చుకున్నామని, ఈరోజు జిజిహెచ్ ను విడిచి వెళుతున్నందుకు ఒక ప్రక్క బాధగా ఉన్న మరొకపక్క విధి నిర్వహణ బాధ్యత తప్పదని తమ బాధను వ్యక్తపరిచారు. మరియు ఈరోజు తమకు ఇంతటి సన్మాన కార్యక్రమం జరిపించిన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ కి మరియు ఆసుపత్రి సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కృష్ణా నదికి త్వరగా వచ్చే ప్రమాదం




రేపల్లె **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** కృష్ణా నదికి వరద వచ్చే ప్రమాదం ఉన్న కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు తెలియజేశారు గురువారం తాసిల్దార్ పెనుమూడి కృష్ణా నది కరకట్ట దిగువన ఉన్న ప్రజలను అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు వరద వస్తే కరకట్ట దిగువనన్న ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిహాబిలిటీషియన్ సెంటర్ కు రావాలని సూచించారు అక్కడ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు మొండితనంగా పల్లెపాలెం లోనే ఉండవద్దని వారికి హెచ్చరికలు జారీ చేశారు ప్రభుత్వ పాఠశాలలో పునరావస్ కేంద్రం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు వీరి వెంట ఆర్ఐ రాంబాబు వీఆర్వోలు పాల్గొన్నారు

## నేతన్నల జీవితాలను విద్యార్థులకు చూపించిన శ్రీ ప్రగతి యాజమాన్యం



రామడుగు**ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** జాతీయ చేనేత దినోత్సవాని పురస్కరించుకొని రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన శ్రీ ప్రగతి హై స్కూల్లో చదువుతున్న ఏడవ తరగతి విద్యార్థులను రామచంద్రాపూర్ లోని చేనేత కార్మికులు నడిపిస్తున్న పవర్లూమ్స్ ని సందర్శించి చేనేత వస్త్రాలను ఎలా తయారు చేస్తారు,పనిచేసే విధానం,వారి కష్టసుఖాలను విద్యార్థులకు చూపించారు పాఠశాల యజమాన్యం. అనంతరం అక్కడ పని చేస్తున్నటువంటి చేనేత కార్మికులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు,పాఠశాల సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు తగు జాగ్రత్తలు



రేపల్లె **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ నిజాంపట్నం మండల అధ్యక్షులు మోపిదేవి విజయనిర్మల వెంకట హరినాథ్ బాబు ఆదేశాల మేరకు బుధవారం నుండి పాగింగ్ మిషన్ల ద్వారా దోమల బెడద లేకుండా ఉండటం కోసం వర్షాలకు దోమలు విపరీతంగా వచ్చినందున ప్రజాసేవ ధ్యేయంగా పాగింగ్ మిషన్ల ద్వారా అన్ని ఏరియాల్లో పొగ చేపిస్తామని ఈరోజున పంచాయతీ నాయకులు అధికారులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిటిసి సభ్యులు నాజరు ఖాన్ మాట్లాడుతూ వర్షాలకు దోమలు విపరీతంగా పుట్టాయని వాటి ద్వారా డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాలు రాకుండా ఉండటం కోసమే ఈ నిర్ణయం తీసుకొని పాగింగ్ మిషన్ల ద్వారా అన్ని వార్డులు, అన్ని ఏరియాల్లోనూ పొగ కొట్టిస్తున్నామని కొన్నిచోట్ల నీళ్ళల్లో కొబ్బరి టెంకలను వదిలిపెడుతున్నారని ,వాటిలో నీళు ఉంటే దోమలు విపరీతంగా పుడతాయని వాటిలో గుడ్డు పెట్టి ఆ లార్వా దోమలు అయ్యి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ వారికి కూడా సూచించారు. పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ మోపిదేవి మార్కండేయులు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని అన్ని ఏరియాలకు ఈ పాగింగ్ మిషన్ ద్వారా పోగ వదిలిస్తామని ఈ మిషన్ను ఆటోలో పెట్టి తీసుకొస్తున్నారని మీ ఏరియాలకు వచ్చినప్పుడు ఆటో వెళ్ళని ప్రదేశం ఉంటే ఆ ఏరియా ప్రజలు జాగ్రత్తలు వహించి మా వారికి సూచనలు ఇచ్చి తీసుకెళ్లి పొగ వదిలించుకోవాలని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఎవరు దోమ కాటు వల్ల అనారోగ్య బారిన పడకూడదని దానికోసమే మన పంచాయతీ పరిధిలో మండల అధ్యక్షులు, సోదరులు మోపిదేవి విజయలక్ష్మి హరినాథ్ బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు ప్రసాదు, లోకేష్ ,శ్యామ్, మరియు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర నేసిన ఘనత చేనేతలది -అర్బన్ ఎమ్మెల్యే




నిజామాబాద్**ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆనాడు భారత స్వాతంత్ర్యోద్య మములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేతని గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని, విదేశీ వస్తువుల బహిష్కరించి స్వదేశీ వస్తువుల వాడకంలో కూడా చేనేత కార్మికులు ముఖ్య పాత్ర పోషించారని, అగ్గిపెట్టెల్లో పట్టే పట్టుచీరలు నేసిన ఘనత మన చేనేత కార్మికులదని,బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక నరేంద్ర మోదీ స్వదేశీ వస్తుల వాడకం పై ప్రతేక దృష్టిపెట్టి వారిని ప్రోత్సాహించే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,చేనేత కార్మికుల త్యాగాలను, వారి శ్రమను గుర్తించిన నరేంద్రమోదీ 2015, ఆగస్టు 7న చెన్నైలో జరిగిన కార్యక్రమంలో భారతదేశ జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రారంభించి, భారత చేనేత లోగోను ఆవిష్కరించడంతోపాటూ ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించారని ఆ సందర్భంగా 2012-14 సంవత్సరాల్లో చేనేత రంగంలో ప్రతిభ కనబరిచిన 72మందికి అవార్డులు (వీరిలో 16 మందికి సంత్ కబీర్ పురస్కారాలు) ప్రదానం చేయడం జరిగిందన్నారు, ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా చేనేత అన్నల బతుకులు మారడం లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరాల పేరుతో చేనేతలకు పని కల్పిస్తామని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా చేనేతలకు చేతినిండా పని కల్పించాలని విజ్ఞప్తి చేసారు చేనేత కార్మికులకు తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిజామాబాదు అర్బన్ లో ఉన్న చేనేత మహిళా కార్మికులను ఎమ్మెల్యే గారు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు ఓబిసి, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరు నాగరాజు, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, మేక విజయగారు, జడ్పిటిసి రెంజల్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు రామ కృష్ణ, ఒ బి సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస్టర్ శంకర్, ఒ బి సీ,మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రచ్చ సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, చేనేత సహకార సంఘము ఉపాధ్యక్షులు ఎస్, ఆర్ సత్య పాల్, ఓ బి సీ మోర్చా అసంబ్లీ కన్వీనర్ గిరిబాబు, నాయకులు కృష్ణ,పల్నాటి కార్తీక్, వెంకటేష్, ఎర్రమ్ గుట్ట లక్ష్మణ్, వీరేందర్, మారుతీ నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ని సన్మానించిన విద్యాశాఖ అధికారులు




నార్పల, **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** మండల తహశీల్దార్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అరుణకుమారిని బుధవారం మండల విద్యాశాఖ అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. తహశీల్దార్ చాంబర్ లో విద్యాశాఖ అధికారులు కృష్ణయ్య, నారప రెడ్డి లు కలిసి ఘనంగా సన్మానించారు.

**అనంతరం మండల సమస్యల పై ముచ్చటించారు.**

గతంలో ఉపాధ్యాయురాలుగా నాయనపల్లి లో పని చేసిన తహశీల్దార్ విద్య శాఖ అధికారులతో పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి లో పని చేసిన అనుభూతి మరువలేనిది అన్నారు. విద్యార్థులు ఒక స్థాయిలోకి వెళ్లిన వారు కలిసినప్పుడు వృత్తి విలువ తెలుస్తుందన్నారు. అదే స్ఫూర్తి తో తహశీల్దార్ గా కూడా పని చేస్తున్నట్లు అధికారులతో తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులతో పాటు నార్పల యస్. సి. కాలనీ ప్రధానోపాధ్యాయులు ఏ.పి.గణేష్, ఎంఇఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ.పీ.దివ్యాంగుల కార్పొరేషన్ ఎం.డి. మీద చర్యలు తీసుకోవాలి.

### షేక్. కాలేషా..

పొదిలి **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ, సచివాలయముల మరియు వాలంటీర్ ల శాఖ మంత్రివర్యులు డోలా. బాల వీరాంజనేయ స్వామి గారిని కలిసి ఏపీ దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మీద ఫిర్యాదు చేసిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా గారు..

**వివరాలలోకి వెళితే..**



ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ లో పలు జిల్లాలలో విధులు నిర్వహిస్తున్న దివ్యాంగ ఉద్యోగులను పరిపాలనా సౌలభ్యం కొరకు (వర్క్ అరెంజ్ మెంట్) పలువురు దివ్యాంగ ఉద్యోగస్తులను పలు జిల్లాలకు మార్చడం జరిగినది. ఎన్నో సంవత్సరాలుగా వారు విధులు నిర్వహిస్తున్న చోటు నుంచి వారికి ముందుగా తెలియపరచకుండా ఆకస్మికంగా మరియు ఉద్దేశపూర్వకంగా వేరొక జిల్లాలకు విధుల నిమిత్తం మార్చటం వలన దివ్యాంగ ఉద్యోగుల కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ లో దివ్యంగా ఉద్యోగి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను పరిగణలలోకి తీసుకొని ఒకసారి తమరు ఇచ్చిన ఉత్తర్వులను పునః పరిసిలించ వలసిందిగా ఏపీ దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వారిని విన్నవించుకున్న, నెలలు గడుస్తున్న చర్యలు తీసుకోలేదు. ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ లో విధులు నిర్వహిస్తున్న దివ్యాంగ ఉద్యోగుల సమస్యల గురించి వినతి పత్రాలు ఇచ్చిన దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కుమార రాజా గారు స్పందించకపోవడంతో తమ దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వస్తున్నాము. దివ్యాంగ ఉద్యోగులు గత 40 సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ లో పలువురు దివ్యాంగులు ఏ ఇబ్బంది లేకుండా విధులు నిర్వహిస్తుండగా ఆకస్మికంగా మరియు ఉద్దేశపూర్వకంగా పరిపాలన సౌలభ్యం కోసం దివ్యాంగ ఉద్యోగులను వారి వారి జిల్లాల నుండి దీర్ఘకాలికంగా విధులు నిర్వహిస్తున్న వారిని వేరొక జిల్లాలకు బదిలీ చేయడమే కాకుండా వారి హోదాలకు సంబంధం లేకుండా వేరొక విధులను ఇవ్వటంతో వారు ఒత్తిడికి లోనై తీవ్ర అనారోగ్య పాలవుతున్నారు. ఎప్పటికప్పుడు దివ్యాంగ ఉద్యోగులు ఈ విషయాలను మేనేజింగ్ డైరెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి బతిమిలాడుతున్న లెక్కచేయకుండా దివ్యాంగ ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీర్ఘకాలికంగా విధులు నిర్వహిస్తున్న దివ్యాంగ చిరు ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయటం తోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గతంలో ఈ విషయాలను గత ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలియపరచిన ఉపయోగం లేకుండా పోయింది. తమరైన పై విషయాలను పూర్తిగా అర్థం చేసుకొని ఆంధ్రప్రదేశ్ లోని దివ్యాంగుల కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న దివ్యాంగ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసం వారిని గతంలో వారు చేసిన ప్రదేశాలలోనే మరలా వారిని విధులలోకి గతంలో విధులు నిర్వహించిన జిల్లాలలోనే విధులు నిర్వహించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరటం తో విచారించి చర్యలు తీసుకుంటానని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు మరియు పల్నాడు జిల్లాల అధ్యక్షులు ధూపాటి రమణయ్య, బత్తుల సాయికుమార్, భాష తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు




నిజామాబాద్ **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** 07/08/2024 నాడు మద్యం తాగి వాహనం నడిపిన 37 మందికి వి. వెంకట్ నారాయణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కౌన్సిలింగ్ నిర్వహించిరు తథనంతరం కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ 34 మందికి 89000 రూపాయల జరిమానా మరియు ముగ్గురికి 15 రోజుల జైలు శిక్ష విధించినారు అని ట్రాఫిక్ ఏసిపి నారాయణ తెలియజేశారు.

## అమ్ములు రాజేష్ గారి సహకారంతో పేదలకు భోజనం పంపిణీ



పొదిలి **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము సైతం కార్యక్రమంలో భాగంగా 100 మంది నిరుపేదలకు అమ్ములు రాజేష్ గారి సహకారంతో పొదిలి కాలేజ్ రోడ్డులోని 100 మంది నిరుపేదలకు భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ మేము సైతం కార్యక్రమంలో భాగంగా మీరు కూడా మిగతా వచ్చినంత పేదలకు మా ద్వారా సహాయం అందించాలని మరిన్ని వివరాలకు 8500009928 ఈ నెంబర్కు సంప్రదించగలరని తెలియజేయడం జరిగింది

## కొత్తపల్లి పాఠశాల హెచ్ఎం సస్పెండ్




నిజామాబాద్ **ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** కోటగిరి మండలం కొత్తపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు కారం అన్నం పెట్టిన ఘటనపై ఉన్నత అధికారులు స్పందించారు పాఠశాల హెచ్ఎం కిషన్ పై సస్పెన్షన్ వేట్ వేశారు అంతేకాకుండా ఇద్దరు టీచర్లకు జారీ చేశారు పాఠశాలలో ఇటీవల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లో భాగంగా కారమన్నం వడ్డించిన ఘటన వెలుగు చూసింది దీనిపై పలు పత్రికలో వేలవడంతో పాటు సంబంధిత ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ఉన్నత అధికారులు సీరియస్ గా స్పందించారు విచారణ చేపట్టాలని డి ఇ ఓ దుర్గాప్రసాద్ను ఆదేశించారు దీనితో ఆయన రెండు రోజుల కిందట విచారణ జరిపారు అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నారు.

## చొప్పదండి పట్టణంలో స్వచ్ఛదనం - పచ్చదనం




చొప్పదండి**ఆగస్టు 07 జనం రిపోర్టర్ :** పట్టణంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురికి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి, దోమల నివారణకు చర్యలు తీసుకుంటూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజా భూంరెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం (5) రోజుల కార్యక్రమములో భాగంగా బుధవారం రోజున చైర్పర్సన్ గుర్రం నీరజ మరియు మున్సిపల్ కమిషనర్ కె. నాగరాజు ఆధ్యర్యములో మురుగునీటి కాలువలు శుభ్రం చేయడం,గుంతలు పూడ్చడం కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమము నిర్వహణలో భాగంగా పట్టణములోని పలు వార్డుల యందు గల మురికి నీటి కాలువలను శుభ్రము చేయించి,మురికి కాలువలు చివరి పాయింట్ల నిలిచిపోయిన నీటిని బయటకు పంపించి మరియు కమ్యూనిటీ సోక్పట్లను ఏర్పాటు చేయుటకు చేయుటకు తాగు చర్యలు తీసుకోవడం జరిగింది.గుంతలను మట్టితో పూడ్చి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.కార్యక్రమములో కౌన్సిలర్లు కొట్టె అశోక్,మాడూరి శ్రీనివాస్,కొత్తూరి మహేష్ మరియు మున్సిపల్ సిబ్బంది మేనేజర్ డి. ప్రశాంత కుమార్, మున్సిపల్ ఎ.ఇ., ఎస్.రాజేశం, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ.అంజయ్య, జూ. అ., కె.శ్రీధర్రెడ్డి, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పిలు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు మరియు నాయకులు మహేశుని మల్లేశం, చేపూరి సత్యనారాయణ, పెరుమాండ్ల గంగయ్య, దండె క్రిష్ట, నలుమాచు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పండగ సీజన్‌లో శనగపప్పు ధరలకు రెక్కలు



పండగ సీజన్‌కు ముందే పప్పుల ధరలు పెరుగుతున్నాయి. దేశంలో అత్యధికంగా వినియోగించే శనగపప్పుకు డిమాండ్ పెరుగుతోంది. అందుకు తగిన సరఫరా లేకపోవడంతో గత నెల నుంచి వీటి ధరలు 10 శాతం పెరిగాయి. దాంతో సమీప భవిష్యత్తులో ఇంకెంత పెరుగుతుందోనని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. స్వీట్‌లు, లడ్డూలు, ఇతర వంటకాల తయారీలో శనగపప్పు అవసరం అవుతుంది. అయితే అంతకుముందు నెల వీటి ధరలు దాదాపు 5% పడిపోయాయి. దాంతో వినియోగదారులకు కొంత ఉపశమనం లభించినట్లయింది. కానీ తాజా నివేదికల ప్రకారం ఇటీవల కాలంలో వీటి ధర 10 శాత పెరగడం మళ్లీ ఆందోళన కలిగిస్తుంది. ఇండియన్ పల్సెస్ అండ్ గ్రెయిన్స్ అసోసియేషన్(ఐపీజీఏ) ప్రకారం..శనగపప్పుకు స్థిరమైన డిమాండ్ ఉంది. దేశీయంగా సరఫరా తగ్గింది. ప్రభుత్వం వద్ద పరిమిత స్టాక్ ఉంది. కానీ, రానున్న రోజుల్లో దిగుమతులు పెరుగుతాయి. దాంతో డిమాండ్‌ను అదుపుచేయవచ్చు. దానివల్ల ధరలు పెరగకుండా నియంత్రించవచ్చు. ప్రభుత్వం శనగపప్పు ధరలు పెరుగుతాయని ముందే ఊహించి పసుపు బఠానీలను భారీగా దిగుమతి చేసుకుంది. కానీ ఆశించిన విధంగా శనగపప్పు డిమాండ్‌ను భర్తీ చేయలేదని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఇదిలాఉండగా, సెప్టెంబరు నాటికి ఆఫ్రికా, ఆస్ట్రేలియాల నుంచి శనగపప్పు దిగుమతులు పెరగడం వల్ల ధరలు మరింత పెరగకుండా నిరోధించవచ్చని కొందరు వ్యాపారులు తెలిపారు. పసుపు బఠానీలను ఎలాంటి సుంకం లేకుండా దిగుమతి చేసుకునేలా అనుమతులు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంతో ధరలు అదుపులో ఉంటాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. వాతావరణ సమస్యలు, ఆఫ్రికా సరఫరాలో జాప్యం, పండగ సీజన్, రాష్ట్ర ప్రభుత్వ కొనుగోళ్లకు అనుమతులు ఇవ్వడం వంటి కారణాలతో రానున్న రోజుల్లో కంది పప్పు ధరలు కూడా పెరుగుతాయిని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## బంగ్లాదేశ్ హింస, షేక్ హసీనా రాకపై జైశంకర్ కీలక ప్రకటన..



బంగ్లాదేశ్ హింసపై ఇండియా ఆందోళన చెందుతోంది. తీవ్ర హింసాత్మక పరిస్థితుల నేపథ్యంలో నిన్న బంగ్లా ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా, భారత్‌కి చేరింది. ఇక్కడ నుంచి బ్రిటన్‌లో ఆశ్రయం పొందేందుకు వెళ్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులను టార్గెట్ చేస్తున్నారు హింసాత్మకవాదులు. దీంతో భారత్ అక్కడి మైనారిటీల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తోంది. తాజాగా భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాజ్యసభలో మాట్లాడుతూ.. "మా దౌత్య కార్యకలాపాల ద్వారా మేము బంగ్లాదేశ్‌లోని భారతీయ సమాజంతో టచ్‌లో ఉన్నామని చెప్పారు. అక్కడ 19,000 మంది భారతీయులు ఉన్నారని అంచనా. 9000 మంది విద్యార్థులు జూలైలో తిరిగి వచ్చారు%ొ% మేము వారి రక్షణ మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి వివిధ సమూహాలు మరియు సంస్థల ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాము. శాంతిభద్రతలను పునరుద్ధరించే వరకు తీవ్ర ఆందోళన చెందుతున్నాము. ఈ సంక్షిష్ట పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని కోరాము. గత 24 గంటలుగా ఢాకాలోని అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఆ దేశంలో మైనారిటీల పరిస్థితిపై ఆందోళన చెందుతున్నాము" అని అన్నారు. బంగ్లాదేశ్ లో ఉన్న భారత్ దేశ వ్యవస్థలను అక్కడి ప్రభుత్వం కాపాడుతుందని అశిస్తున్నామని అన్నారు. బంగ్లాదేశ్ లోని మైనారిటీలు, వారి వ్యాపారాలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. ఆ దేశంలోని హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని, బంగ్లాదేశ్ సైన్యంతో ఎప్పటికప్పుడు భారత్ మాట్లాడుతూనే ఉందని జైశంకర్ సభలో చెప్పారు. ఆ దేశంలో భారత్‌కి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, షేక్ హసీనా భారత్ వస్తానని అభ్యర్థించినట్లు వెల్లడించారు. అతి తక్కువ సమయంలో ఆమె భారత్ వస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపారు.

## ఈ నెల 15న రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం



రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో మంత్రి నారాయణ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సుకు మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, డైరెక్టర్ హరి నారాయణన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు, డ్రైన్లల్లో పూడిక తొలగింపుపై కమిషనర్లకు సూచనలు చేశారు మంత్రి నారాయణ. వివిధ ప్రాంతాల్లో క్యాంటీన్ భవనాలు నిర్మాణం జరుగుతున్న తీరుపై మంత్ర్ నారాయణ ఆరా తీశారు. డ్రైన్లల్లో పూడిక తీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఈ నెల 15వ తేదీన రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. 33 మున్సిపాలిటీల్లో 100 క్యాంటీన్లు ప్రారంభించనున్నామని, రాబోయే వారం రోజులు అన్న క్యాంటీన్లపై కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. క్యాంటీన్ భవనాల్లో కిచెన్ ఏర్పాటు చేసే టీములతో సమన్వయం చేసుకోవాలని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉంటే..నిన్న ఏపీలో అన్న క్యాంటీన్ల ప్రారంభానికి సర్వం సిద్ధమవుతోంది. ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో వంద అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ప్రారంభించనుంది. అయితే దీనిని ఎలా నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం అనేక ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అన్న క్యాంటీన్ల నిర్వహణపై కలెక్టర్లతో సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమలలో కొనసాగుతున్న నిత్యాన్నదానం తరహాలోనే అన్న క్యాంటీన్లను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

## తెలంగాణ పౌరుషాన్ని తట్టి లేపిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొ.జయశంకర్



తెలంగాణ పౌరుషాన్ని తట్టి లేపిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ట్వీట్ చేసారు. తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ట్విట్టర్ వేదికగా నివాళులర్పించారు. అనంతరం ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఆరు దశాబ్దాల తెలంగాణ పోరాటానికి ఊపునిచ్చిన ఉద్యమ శిఖరం, పుట్టుక మీది, చావు మీది.. బ్రతుకంతా తెలంగాణది అని తెలంగాణ పౌరుషాన్ని తట్టి లేపిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. మరోవైపు తెలంగాణ సిద్ధాంత కర్త, ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని కేంద్ర మంత్రి ఎక్స్ లో రాసుకొచ్చారు. విద్యార్థి దశ నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కీలక పాత్ర పోషించారు. విద్యార్థుల్లో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపుతూ.. నాయకులకు తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని తెలియజేస్తూ.. పోరాటానికి దిశా నిర్దేశం చేస్తూ అనునిత్యం ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించారు జయశంకర్ సార్.

## ఏపీలో త్వరలోనే ఆదరణ పనిముట్ల పంపిణీ




ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని కోరారు ఏపీ సీఎం చంద్రబాబు . వైద్య ఆరోగ్య శాఖ, ఆస్పత్రుల పనితీరును మెరుగుపర్చాల్సిన అవసరం ఉందనీ.. సామాన్యుడు ఖర్చు చేసిన ప్రతి రూపాయికి తగ్గ వైద్యం అందాలని సీఎం చంద్రబాబునాయుడు చెప్పారు. కార్పొరేట్ ఆస్పత్రులు లాభాలు ఆశించి మెరుగైన వైద్యం అందిస్తున్నప్పుడు మనం ఏ లాభం లేకుండా కేవలం సేవ చేస్తున్నప్పుడు ఎందుకు మెరుగైన వైద్యం అందించలేకపోతున్నాం అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ ఆస్పత్రులతో ప్రభుత్వ ఆస్పత్రులు పోటీపడాలని, ఇది సవాల్ గా తీసుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని చెప్పారు. "గత ప్రభుత్వం నిలిపేసిన ఆదరణ పనిముట్లు సత్వరమే పంపిణీ చేయాలి. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో వెంటనే లబ్ధిదారులకు అందించాలి. సాధ్యమైనంత త్వరగా ఆ బీసీ భవనాలు పూర్తి చేయాలి. గౌడ, ఈడిగ సామాజిక వర్గం వారు కల్లు విక్రయిస్తారు. అందుకే వారికి 15 నుండి 20 శాతం వరకు దేశం షాపులు కేటాయించగలిగితే ఆర్థికంగా బలపడతారు. రైతులకు 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించాలి. గత ప్రభుత్వం లాగా గోతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని మళ్లీ తీసుకురాకూడదు. ఎక్కడ పండించిన ధాన్యం అక్కడే దగ్గర్లోని రైస్ మిల్ కు తీసుకెళ్లే వెసులుబాటు రైతుకు కల్పించాలి" అని చంద్రబాబు చెప్పారు.

# సంక్షుభిత బంగాళం





భయపడినంతా అయింది. బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయింది. హింసాత్మకంగా మారిన విద్యార్థుల నిరసనలు, వెల్లువెత్తుతున్న ప్రజాగ్రహం మధ్య అవామీ లీగ్ పార్టీ సారథి షేక్ హసీనా ప్రధానిగా రాజీనామా చేసి, సైనిక విమానంలో దేశం విడిచిపోవాల్సి వచ్చింది. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా సాగిన 1971 నాటి బంగ్లాదేశ్ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నవారి కుటుంబ సభ్యు లకు ప్రభుత్వోద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లు కల్పించిన వివాదాస్పద కోటా విధానంపై మొదలైన రచ్చ చివరకు ఇంతకు దారి తీసింది. జూలైలో ఢాకా యూనివర్సిటీలో ఆరంభమైన విద్యార్థుల నిరసన ప్రదర్శనలు ఇంతలు అంతలై, ఘర్షణలకు దారి తీశాయి. గత నెలలోనూ, అలాగే ఈ ఆదివారమూ కలిపి 300 మందికి పైగా అమాయకుల ప్రాణాలు పోవడంతో బంగ్లాలో పరిస్థితులు వేగంగా మారాయి. గత నెలలో సుప్రీమ్ కోర్ట్ జోక్యం చేసుకొని, అన్నీ కలిపి 56 శాతమున్న రిజర్వేషన్లను 7 శాతానికి తగ్గించినప్పుడు నిరసనలు తగ్గి, ప్రశాంతత నెలకొంటుందని భావించారు. అప్పటికి కాస్త ఆగినట్టనిపించినా, మృతుల కుటుంబాలకు న్యాయం పేరిట మళ్ళీ నిరసనలు రేగాయి. ప్రభుత్వ అనుకూల, ప్రతికూల వర్గాల మధ్య మళ్ళీ రేగిన ఘర్షణల్లో ఒక్క ఆదివారమే 100 మంది దాకా చనిపోవడం, విద్యార్థుల 'చలో ఢాకా' ప్రదర్శన నేపథ్యంలో అగ్నిపర్వతం బద్దలైంది. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను గుర్తించకుండా, నిరంకుశంగా వ్యవహరిస్తే ఎంతటి పాపు లర్ నేతకైనా ఎలాంటి దురవస్థ తలెత్తుతుందో సోమవారం నాటి దృశ్యాలు కళ్ళకు కట్టాయి. దేశ వ్యాప్త కర్ఫ్యూ, ఇంటర్నెట్ సేవల సస్పెన్షన్ విధించినా ఢాకాలో రోడ్ల నిండా జనం, ప్రధాని నివా సాన్ని వారు చుట్టుముట్టిన తీరు, హసీనా రాజీనామా, విలాసవంతమైన ఆమె నివాసంలోకి జనం చొచ్చుకుపోయి లూటీ సాగించిన తీరు చూస్తుంటే... సరిగ్గా రెండేళ్ళ క్రితం 2022 జూలైలో శ్రీలంకలో అధ్యక్షుడు రాజపక్సేకు ఎదురైన ఘటనలు గుర్తుకొస్తాయి. దేశాలు, ప్రజలు వేరైనా, రెండు ఘటనల్లోనూ నిరంకుశ పాలన, అవినీతి, ఆశ్రిత పక్షపాతాలే ఇంతటి జనాగ్రహానికి కారణమయ్యా యని మరిచిపోరాదు. అయితే, బంగ్లాలో రెచ్చిపోయిన జనం ప్రధాని నివాసంలోకే కాక, ఆఖరికి దేశ పార్లమెంట్‌లోకి చొరబడి యథేచ్ఛగా ప్రవర్తించడం విస్మయం కలిగిస్తుంది. షేక్ హసీనా తండ్రి, బంగ్లాదేశ్ జాతిపిత అయిన ముజిబుర్ రెహమాన్ విగ్రహాన్ని సైతం ధ్వంసం చేయడం, బంగబంధు మ్యూజియమ్‌ను తగలబెట్టడం, అధికార అవామీ లీగ్ ఆఫీసులకూ – పోలీస్ స్టేషన్లకూ – ప్రభుత్వ ఆఫీసులకూ నిప్పు పెట్టడం ప్రజాస్వామ్య వాదులకు ఆవేదన, ఆందోళన కలిగించక మానవు. అయిదు దశాబ్దాల స్వతంత్ర బంగాళం ఇటీవలెన్నడూ చూడని హింస, రాజకీయ సంక్షోభం ఇది. ఒక రకంగా ఇది అయిదుసార్లు బంగ్లా ప్రధానిగా వ్యవహరించిన 76 ఏళ్ళ హసీనా స్వయంకృతం. 2009 జనవరి నుంచి పదహారేళ్ళుగా నిర్విరామంగా అధికారంలో ఉన్న ఈ ఉక్కుమహిళ అనేక సంక్షోభాలనూ, హత్యాయత్నాలనూ దాటి వచ్చి, దేశాన్ని ఆర్థికంగా పైకి తెచ్చిన మాట నిజమే. ఒక దశలో ఇస్లామిక్ ప్రపంచంలో ప్రజాస్వామ్య, లౌకికవాదాలకు నమూనాగా తెచ్చుకున్న పేరూ పెద్దదే. కానీ, ప్రతిపక్ష నేతల్ని జైలులో పెట్టి, విమర్శకులను దేశద్రోహులుగా చిత్రించి, చట్టంతో పని లేకుండా ప్రత్యర్థుల్ని అడ్డు తొలగించుకుంటూ వచ్చి అభిమానుల్లో సైతం అప్రతిష్ఠ తెచ్చుకున్నారు. కోవిడ్ అనంతర పరిస్థితులు, రష్యా – ఉక్రెయిన్ యుద్ధంతో ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైంది. పెరిగిన ధరలు, పెచ్చుమీరిన నిరుద్యోగం, అణచివేతలతో అన్ని వర్గాల్లో అసంతృప్తి పేరుకుంది. పైగా, గడచిన రెండు తడవలుగా బంగ్లా ఎన్నికలు పరిహాసప్రాయమయ్యాయి. ముఖ్యంగా ఈ ఏటి జన వరి ఎన్నికలు వట్టి రిగ్గింగ్ అనే ఆరోపణలూ వచ్చాయి. ఇప్పుడామె రాజీనామాతో రోడ్డు మీద కొచ్చి ఆడామగా ఆనందిస్తున్న తీరు చూస్తే మార్పుకై జనం ఎంతగా మొహం వాచారో అర్థమవుతుంది. హసీనా రాజీనామాతో ప్రస్తుతం బంగ్లాదేశ్ సైన్యం కనుసన్నల్లోకి వెళ్ళింది. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్మీ ఛీఫ్ సమావేశమైనట్టు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుత ఆందోళనలకు అడ్డుకట్ట వేసి పరిస్థితిని చక్కదిద్దుతామనీ, త్వరలోనే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటవుతుందనీ ఆర్మీ ఛీఫ్ ప్రకటించారు. అయితే, అది అంత సులభమేనా? దేశమంతా అల్లకల్లోలంగా ఉంది. పాలనా యంత్రాంగం పూర్తిగా పడకేసింది. సాక్షాత్తూ సైన్యం ఎదుటే ప్రదర్శకులు రెచ్చిపోతున్న దృశ్యాలూ కనిపించాయి. గత వారం నిషేధానికి గురైన జమాతే ఇస్లామీ వర్గీయులు సహా ఇంతకాలం అణచివేతకు గురైన ప్రతిపక్షాల మద్దతుదారులూ రోడ్డెక్కడంతో నిరసనకారుల్లో అందరూ విద్యార్థులే అనుకోలేం. అనూహ్య విధ్వంసం చూస్తుంటే, అసాంఘిక శక్తులు చేరాయన్న అనుమానాలూ వినిపిస్తున్నాయి. బంగ్లాదేశ్ పరిణామాలు భారత్‌పై చూపే ప్రభావమూ ఎక్కువే. కొన్నేళ్ళుగా భారత అనుకూల హసీనా ఏలుబడి మనకు కలిసొచ్చింది. ఇప్పుడిక ప్రతికూల పార్టీలు అక్కడ అధికారంలోకి వస్తే చిక్కులు తప్పవు. మళ్ళీ ఒకప్పటిలా సరిహద్దులో తీవ్రవాద సంస్థల పీడ పెరుగుతుంది. అవి అక్కడ తిష్ఠ వేసి, మన ఈశాన్య రాష్ట్రాల్లో సమస్యలు సృష్టిస్తాయి. చొరబాట్లూ ఎక్కువవుతాయి. కోటీ 30 లక్షల మంది హిందువులున్న బంగ్లాలో భారత మైనారిటీల భద్రత ప్రశ్నార్థకమవుతుంది. హసీనా ఉండగానే వారి పైన దాడులు తప్పలేదు. ఇక, ఛాందసవాద, ప్రతికూల శక్తులు గద్దెనెక్కితే పరిస్థితి ఎలా ఉంటుందో? అలాగే, ఢాకా దృశ్యాలను చూస్తే, ఇదే అదనుగా తీవ్రవాద శక్తులు విజృంభించ కుండా బంగ్లా సమాజం అప్రమత్తం కావాలనిపిస్తోంది. ముందుగా శాంతిభద్రతలు నెలకొనడం అవసరం. ఎలాంటి సర్కారుతో సాగాలి, మళ్ళీ ఎన్నికలు లాంటివన్నీ ఆ తర్వాతే! అది పూర్తిగా ఆ దేశ అంతర్గత వ్యవహారం, ప్రజాభీష్టం. ఏమైనా రానున్నరోజులు బంగ్లాకే కాదు భారత్‌కూ కీలకం.

# 'శవాలదిబ్బ'... ఆ మారణహోమానికి 79 ఏళ్లు





హిరోషిమా, నాగసాకిలపై అణ్వస్త్ర దాడులు జరిగి నేటికి (ఆగస్టు 6, 2024) 79 ఏళ్లు. ప్రపంచాన్ని దిగ్భ్రాంతిలో ముంచేసిన తీరని విషాదం. జపాన్‌లో 1945 ఆగస్ట్‌లో జరిగిన అణు బాంబు పేలుళ్లతో హిరోషిమాలో లక్షా 40వేల మంది, నాగసాకిలో 74వేల మందిని బలి తీసుకున్న ఉదంతం. ప్రపంచంలోనే తొలి అణు బాంబు దాడిగా పేరొందిన ఈ దాడుల ధాటికి విలవిల్లాడిన జపాన్ శత్రు దేశాలకు లొంగిపోవడంతో 1945 ఆగస్ట్ 14న రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. హిరోషిమా డే సందర్భంగాఈ ఘటనకు సంబంధించిన కొన్ని ప్రత్యేక సంగతులు..! 1945 ఆగష్టు 6న జపాన్‌లోని హిరోషిమా నగరంపై అమెరికా అణు బాంబు జారవిడిచింది. ఎనోలా గే అనే అమెరికన్ %దీ%-29 బాంబర్, జపాన్ నగరం హిరోషిమాపై "లిటిల్ బాయ్" అనే అణు బాంబును జారవిడిచింది. ఈ బాంబు పేలిన కాసేపట్లోనే 5 చ.కి.మీ. పరిధిలోని ప్రాంతం నాశనమైంది. 80 వేల మంది ప్రాణాలు కోల్పోగా, 35 వేల మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయాలు, రేడియన్ ప్రభావంతో వేలాదిమంది చనిపోయారు. మరో మూడు రోజులకు అంటే ఆగస్టు 9న నాగసాకి నగరంపై అమెరికా మరో భారీ అణుబాంబుతో దాడి చేసింది. హిరోషిమా అంటే జపనీస్ బాషలో విశాలమైన దీవి. దీవుల సమాహారమైన జపాన్‌లోని అతిపెద్ద దీవిలో ఉన్న పెద్ద నగరం హిరోషిమాపై యురేనియం-235తో తయారు చేసిన "లిటిల్ బాయ్", నాగసాకిపై ప్లూటోనియంతో తయారుచేసిప "ఫ్యాట్ మ్యాన్" అనే అత్యంత పవర్‌ఫుల్ బాంబును ప్రయోగించింది. 'ఎనోలా గే' అనే విమానం బరువు 9 వేల పౌండ్లు, పొడవు 10 అడుగులు. ఈ బాంబు నేలను తాకడానికి ముందే, 1750 అడుగుల ఎత్తులోనే పేలింది. ఈ దాడికి ముందు హిరోషిమా జనాభా దాదాపు 3.4 లక్షలు కాగా, తర్వాత అది 1.37 లక్షలకు పడిపోయిందంటే ఈ విధ్వంసాన్ని అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా జపాన్‌లో ఐదు నగరాలను ఎంచుకుంది. కోకురా, హిరోషిమా, యోకోహామా, నీగాటా ,క్యోటో. ఈ దాడులకు యునైటెడ్ కింగ్‌డమ్ సమ్మతించింది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, పురాతన రాజధాని పట్ల అప్పటి సెక్రటరీ ఆఫ్ వార్ హెన్రీ స్టిమ్సన్‌కు ఉన్న అభిమానం కారణంగా క్యోటో తప్పించుకుంది. దానికి బదులుగా, నాగసాకి నగరం బలైంది. ఈ బాంబు పేలుళ్లలో బతికి బయటపడిన వారిని హిబాకుషా అంటారు. పేలుళ్ల ప్రభావంతో ఏర్పడిన రేడియేషన్, విషవాయువులు ప్రభావంతో బాధితుల మానసిక వేదన, బాధలు వర్ణనాతీం. అణ్వాయుధాల వినాశకరమైన ప్రభావాన్ని కళ్లకు కట్టిన మారణహోమం.

### ఇపుడు అణుయుద్ధం జరిగితే

రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఉత్తర, దక్షిణ అమెరికా ఘర్షణలు మధ్య ఇపుడు అణు యుద్ధం జరిగితే ఎంతమంది చనిపోవచ్చు? అనేది ప్రధానంగా వినిపించే ప్రశ్న. అణు సంఘర్షణ ప్రభావాలను అధ్యయనం చేస్తూ సంవత్సరాలు గడిపిన జర్నలిస్ట్ అన్నీ జాకబ్‌సెన్ అంచనాల ప్రకారం అణు యుద్ధం ప్రారంభమైన 72 నిమిషాల్లోనే దాదాపు ఐదు బిలియన్ల మంది ప్రజలు చనిపోతారు. రేడియేషన్ ప్రభావం అత్యంత దారుణంగా ఉంటుంది. ఎందుకంటే ఇప్పటికే ఓజోన్ పొర చాలా దెబ్బతింది కనుక అణువిస్ఫోటనాలు జరిగితే ఊహకందని విధ్వంసమే. అణుయుద్ధం నుండి బతికిన వారికి ఆహారం లభించదు. ఆకలితో అలమటించి. పోషకాహార లోపంతో కృంగి కృశించి ప్రాణాలొదులుతారు.

# ఒడిదుడుకుల్లో జనాభా పెరుగుదల!

జనాభా పెరగడంపై మీ అభిప్రాయం ఏంటని అడిగితే ఏం సమాధానమిస్తారు.. ప్రజలు పెరిగితే మంచితే కదా..శ్రామిక అవసరాలు తీరుతాయి.. అని కొందరు అంటారు. జనాభా ఎక్కువైతే మౌలిక అవసరాలకు ఎక్కువ ఖర్చు చేయాలి..ఉపాధి కరవవుతుంది..నిరుద్యోగం పెరుగుతుంది..ఆకలి అధికమవుతుంది.. అని ఇంకొందరు అభిప్రాయపడుతారు. ప్రాంతాలవారీగా స్థానిక అవసరాలు, అక్కడి ప్రజల అవగాహన, సదుపాయాలు, ఆర్థిక పరిస్థితులు, కుటుంబ నేపథ్యం..వంటి చాలా కారణాలు జనాభాను ప్రభావితం చేస్తాయి. ఈ జనాభా పెరుగుదలలోని తారతమ్యాలు ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో అసమానతలను పెంచుతున్నాయి. 1950 నుంచి 2023 వరకు ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల ఎలా ఉందో తెలియజేస్తూ ఐక్యరాజ్య సమితి నివేదిక విడుదల చేసింది. జనాభా పెరుగుదల కొన్ని ప్రాంతాలను వృద్ధి పథంలోకి తీసుకెళితే..మరికొన్ని ప్రాంతాలను నష్టాల్లోకి నెట్టేస్తోంది. యువత ఎక్కువగా ఉన్న భారత్‌లో శ్రామికశక్తికి ప్రస్తుతం ఢోకాలేదు. ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన ప్రాంతాల సరసన చేరిన జపాన్ వంటి దేశాల్లో యువతలేక అల్లాడిపోతున్నారు. పిల్లల్ని కనడానికి ప్రభుత్వం అక్కడి దంపతులకు ప్రత్యేక వెసులుబాటు అందిస్తోంది. అక్కడ జనాభా తగ్గిపోవడానికి ప్రధాన కారణం యువత వివాహాలకు సుముఖంగా లేకపోవడం, వివాహమైనా పిల్లలను కనడానికి ఆసక్తిచూపకపోవడమేనని తెలుస్తోంది. నిరుద్యోగం, అధిక జీవన వ్యయం, మహిళల పట్ల వివక్ష తదితర సమస్యలు ఇందుకు దోహదం చేస్తున్నాయి. వివాహం చేసుకుని సంతానాన్ని కనే వారికి జపాన్ ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నా యువత నిర్ణయంలో పెద్ద మార్పు ఉండడంలేదని తెలుస్తోంది. జపాన్ 2070నాటికి 30శాతం మేర జనాభాను కోల్పోయే ప్రమాదం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి.

### ఆసియాలో...

ఆసియాలో 1950లో ఏటా జనాభా పెరుగుదల దాదాపు 58 కోట్లుగా ఉండేదని నివేదిక చెబుతుంది. 73 ఏళ్ల తర్వాత 2023లో అది 65 కోట్లుగా ఉంది. 1990ల్లో గరిష్ఠంగా జనాభా పెరుగుదల సుమారు 90 కోట్లకు చేరింది. క్రమంగా తర్వాతికాలం నుంచి పడిపోయింది. 2012లో ఘణనీయంగా దిగజారింది.



చారిత్రాత్మకంగా భారత్, చైనా, ఇండోనేషియా..వంటి దేశాల్లో 20వ శతాబ్దంలో పారిశుద్ధ్యం, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయ పురోగతి, ఉపాధి అవకాశాలు మెరుగుపడడంతో జనాభా పెరిగింది.

### ఆఫ్రికా.. ఆకలిరాజ్యం

ఓ వైపు జనాభాలేక ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంటే ఆఫ్రికాలో మాత్రం అందుకు భిన్నంగా జనాభా పెరుగుతోంది. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం..1950లో ఏటా సరాసరి 98 లక్షల జనాభా పెరుగుదల ఉండే ఆఫ్రికాలో 2023 నాటికి అది 4.6 కోట్లకు చేరింది. అయితే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సరైన ఉపాధి అవకాశాలులేక అక్కడి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పోషకాహారలోపంతో ఉన్నవారి సంఖ్య ఏటా పెరుగుతోంది. ఆకలి తాండవిస్తోంది.

### యూరప్‌లో..

పారిస్, లండన్, బ్రిటన్..వంటి ప్రాంతాల్లోని ప్రజల్లో అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉంది. దాంతో ఏళ్లకాలం నుంచే ఎక్కువగా పిల్లల్ని కనకుండా జాగ్రత్త పడ్డారు. సరాసరి ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలను మాత్రమే కనేవారు. అది ప్రస్తుతం మరింత తగ్గిన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 1950లో ఏటా జనాభా పెరుగుదల 95 లక్షలుండే యూరప్‌లో 2023 నాటికి అది 63 లక్షలకు చేరింది.

### అగ్రరాజ్యం అమెరికాలో..

క్రిస్టఫర్ కొలంబస్ 1490లో అమెరికాను కనుగొనే దానికంటే ముందు అక్కడ కేవలం రెండు తెగలకు చెందిన ప్రజలే ఉండేవారు. దాంతో జనాభా తక్కువగా ఉండేది. క్రమంగా విద్యా వ్యవస్థ విస్తరించింది. అమెరికాలో స్త్రీ, పురుష భేదాలు తక్కువగా ఉంటాయి. దాంతో దాదాపు అందరూ ఉద్యోగాలు చేసేవారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే అమెరికాలో నివసించడం ఖర్చుతో కూడుకున్న విషయం. కాబట్టి పిల్లల్ని తక్కువగానే కనేవారు. దంపతులిద్దరు ఉద్యోగాలు చేయడంతో డబ్బు ఆదా అయ్యేది. కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించేవారు. సంస్థలు స్థాపించేవారు. అక్కడి జనాభాకు ఉపాధి దొరకండంతోపాటు మరింత మంది అవసరం ఏర్పడేది. దాంతో ఇతర దేశాల నుంచి అమెరికాకు వలసలు పెరిగాయి. కానీ అక్కడి ప్రజలు మాత్రం జనాభా పెరుగుదలపై అప్రమత్తంగానే ఉన్నారు. 1950లో జనాభా ఏటా పెరుగుదల 40 లక్షలుగా ఉండేది. ప్రస్తుతం అదే కొనసాగుతోంది. జనాభా ఎక్కువగా ప్రాంతాల్లో జననాల నియంత్రణ ఆవశ్యకత పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రజలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో దాని పెరుగుదలకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని చెబుతున్నారు. జనాభా తారతమ్యాలు ఏర్పడకుండా ప్రపంచదేశాలు కొన్ని నియమాలు రూపొందించుకుని వాటిని పాటించాలని కోరుతున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com